తెలుగు దిన పత్రిక

http://aksharagalam.com

# అక్షరగళం


నిజం..నిర్భయంగా

హైదరాబాద్ | ఆదివారం | 08-02-2026 | సంపుటి-03 | సంచిక-243 | పేజీలు - 08 | వెల:3/–



## మలేసియాలో త్వరలో కొత్త కాన్సులేట్ ఏర్పాటు

కౌలాలంపూర్‌లో ప్రధాని మోడీ ప్రకటన

ఘనంగా స్వాగతం పలికిన ప్రవాస భారతీయులు




కౌలాలంపూర్,ఫిబ్రవరి 7(అక్షరగళం ): మలేసియాలో త్వరలో కొత్త కాన్సులేట్ ఏర్పాటు చేయనున్నట్టు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పారు. రెండ్రోజుల మలేసియా పర్యటన నిమత్తం శనివారంనాడు కౌలాలంపూర్ చేరుకున్న ఆయనకు మలేసియా ప్రధాని అన్వర్ ఇబ్రహీం సాదర స్వాగతం పలికారు. భారతీయ సంప్రదాయ ప్రవాస భారతీయులు ఆహ్వానం పలికారు. అనంతరం కౌలాలంపూర్ లోని భారత సంతతి ప్రజలతో ఆత్మీయ సమ్మేళనంలో మోదీ పాల్గొన్నారు. భారత్ పదేళ్లలో వేగంగా సాధిస్తున్న ప్రగతిని ఈ సందర్భంగా మోదీ వివరిస్తూ, పదేళ్ల క్రితం 11వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్న భారతదేశం ప్రస్తుతం మూడో స్థానానికి చేరిందన్నారు. ఇండియాలో చదువుకునే విద్యార్థులకు త్వరలోనే తిరువళ్లువర్ స్కాలర్‌షిప్‌లు ఇస్తామని చెప్పారు.




## క్వాంటమ్ ఏర్పాటు చారిత్రక ఘట్టం

### అమరావతిలో ఏర్పాటుపై మంత్రుల హర్షం

భారత తొలి క్వాంటమ్ ఎకో సిస్టమ్‌కు అమరావతిలో శంకుస్థాపన ఓ చారిత్రక ఘట్టమని మంత్రులు అచ్చెన్నాయుడు, మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, వంగలపూడి అనిత, బీసీ జనార్ధన్ రెడ్డి, ఆనం రామనారాయణరెడ్డిలు ప్రశంసించారు. దేశ భవిష్యత్తును ముందే ఊహించే విజన్ ఉన్న నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు అని కొనియాడారు.



## ఆరాటమంతా హెడ్‌లైన్స్ కోసమే

### రిజిజు విమర్శలు

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై కేంద్రమంత్రి కిరణ్ రిజిజు విమర్శలు చేశారు. హెడ్‌లైన్స్‌లో నిలిచేందుకు ఆయన ఆరాటపడుతున్నారని ఎద్దేవా చేశారు. ఈ మేరకు బిహార్ రాజధాని పట్నాలో శనివారం మీడియాతో మాట్లాడారు. "ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలో దేశం ఎంతో పురోగతి సాధించింది.



## హైడ్రా కమిషనర్ ఫోన్ ఇన్ ..

### ప్రజల నుంచి ఫిర్యాదుల వెల్లువ

ప్రభుత్వ స్థలాలు, నీటి వనరుల పరిరక్షణ కోసం హైడ్రా పరిధిని ఔటర్ రింగురోడ్డు బయట కూడా విస్తరించాలని పలువురు హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను కోరారు. భూ ఆక్రమణదారులను ఉపేక్షించవద్దని హైడ్రాను కోరారు. తమ ప్రాంతాల్లో ఉన్న చెరువుల్లో మురుగు చేరుతోందని, దుర్గంధభరిత వాతావరణంలో అవస్థలు పడుతున్నామని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు.



## మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ

### బస్తర్ జిల్లాలో లొంగిపోయిన 51మంది మావోలు

మావోయిస్టులకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఛత్తీస్‌గఢ్ జిల్లా బస్తర్ డివిజన్‌లో 51 మంది మావోయిస్టులు లొంగిపోయారు. వీరిపై రూ.1.61 కోట్ల రివార్డు ఉంది. వీరంతా బస్తర్ ఎస్పీ జితేందర్ యాదవ్ సమక్షంలో శనివారంనాడు లొంగిపోయారు.

2

## ప్రజల సమస్యలను ఏనాడైనా పట్టించుకున్నారా?

### భాజపా, బీఆర్ఎస్ చీకటి ఒప్పందం : సీఎం రేవంత్‌రెడ్డి

ప్రాణహిత - చేవెళ్ల ప్రాజెక్టు కోసం రూ.38వేల కోట్లతో నాటి సీఎం రాజశేఖర్‌రెడ్డి శ్రీకారం



వికారాబాద్ జిల్లా పరిగిలో ఏర్పాటు చేసిన బహిరంగసభలో సీఎం

భాజపా అభ్యర్థుల బీఫామ్‌లు బీఆర్ఎస్ పార్టీలో ఇచ్చే దుస్థితి ఏర్పడింది

గల్లీ భాజపా నేతలు పనిచేయకపోతే మోదీని అడగలేము కదా?

కేసీఆర్ సీఎం అయ్యాక రంగారెడ్డి జిల్లాలోని ప్రాజెక్టులన్నీ నిర్వీర్యం..

చేవెళ్ల ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసే బాధ్యత మాది

-2






## పోచారం కాంగ్రెస్‌లోకి ఎందుకెళ్లారు

ప్రజలంతా ఆయనను నిలదీయాల్సిందే

గతంలో తిట్టిన కాంగ్రెస్ పంచన చేరిన పోచారం

అమలుకాని హామీలతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్

బాన్సువాడ కార్నర్ మీటింగ్‌లో కెటిఆర్ విమర్శలు

కామారెడ్డి,ఫిబ్రవరి7 (అక్షరగళం ): కాంగ్రెస్ పార్టీలోకి పోచారం శ్రీనివాస్ రెడ్డి ఎందుకు పోయారో బాన్సువాడ ప్రజలకు సమాధానం చెప్పవలసిన అవసరం ఉందని కేటీఆర్ డిమాండ్ చేశారు. కేసీఆర్ హయాంలో తెలంగాణలో స్వర్ణయుగం నడిచిందని బీఆరఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. పేదల కోసం కేసీఆర్ అనేక పథకాలను ప్రవేశపెట్టారని గుర్తుచేశారు. కానీ అడ్డగోలు హామీలిచ్చి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు. కామారెడ్డి జిల్లా బాన్సువాడలో మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో కేటీఆర్ పాల్గొన్నారు. ముందుగా కొయ్యగుట్టలో అమర వీరుల స్తూపం వద్ద కేటీఆర్ నివాళులర్పించారు.

మిగతా 2లో

## ఆధిపత్య పోరు కావాలా?.. అభివృద్ధి కావాలా?



నేతల గొడవలతో అభివృద్ధి వెనక్కు

మున్సిపల్ ప్రచారంలో హరీష్ రావు విమర్శలు

-2

## ఎన్నాళ్లు కేంద్రాన్ని తిడుతూ పాలిస్తారు

కెసిఆర్‌పై చర్యలు తీసుకుంటే అడ్డుకున్నదెవరు

రేవంత్ తీరుపై మండిపడ్డ కిషన్ రెడ్డి



హైదరాబాద్,ఫిబ్రవరి7 (అక్షరగళం ) : మాజీ సీఎం కేసీఆర్‌పై చర్యలు తీసుకుంటామంటే.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఎవరు అడ్డుకున్నారో చెప్పాలని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు. రాష్ట్రంలో చర్యలు తీసుకోవాల్సింది సీఎం కాదా అని ప్రశ్నించారు. నాంపల్లిలోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కిషన్ రెడ్డి మాట్లాడారు. ముఖ్యమంత్రికి చేతగాక.. బాధ్యతారాహిత్యంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కేసీఆర్ తమకు అవసరం అని చెప్పుకోవాలి కానీ.. కిషన్ రెడ్డి, కేంద్ర ప్రభుత్వం నిందలు వేయొద్దని హితవు పలికారు. కిషన్‌రెడ్డిని అడ్డుపెట్టి సీఎం రేవంత్‌రెడ్డి ఎక్కువ రోజులు తప్పించుకోలేరన్నారు. కేసీఆర్‌పై చర్యలు తీసుకోవాలని ఏ ఒక్క రోజైనా రాహుల్‌గాంధీ.. రేవంత్ రెడ్డిని ఆదేశించారా? అని ప్రశ్నించారు. కేసీఆర్‌పై చర్యలకు రాహుల్ గాంధీ అడ్డుపడకుంటే తక్షణమే చెప్పాలని డిమాండ్ చేశారు.

మిగతా 2లో



## విద్యతో పాటు సంస్కారం కూడా నేర్పండి

పిల్లలను తీర్చిదిద్దే బాధ్యత విద్యాలయాలదే

పెందుర్తిలోని బాలాజీ హై ఫీల్డ్స్ స్కూల్‌లో

జరిగిన కార్యక్రమంలో మాజీ

ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు

-2




## దేశ సాంకేతిక రంగంలో మలుపురాయి

అమరావతిలో క్వాంటమ్ కంప్యూటింగ్ టెక్నాలజీ

50 ఎకరాల్లో కార్యాలయాలకు శంకుస్థాపన

క్యాంటమ్ కంప్యూటింగ్ సెంటర్ దేశానికి గేమ్ ఛేంజర్

ఆనాడు హైటెక్ సిటీతో టెక్నాలజీ రంగంలో పెనుమార్పులు

ఇప్పుడు ప్రపంచానికి దిక్సూచిగా అమరావతి క్వాంటమ్

శంకుస్థాపన కార్యక్రమంలో సిఎం చంద్రబాబు

టెక్నాలజీ కన్నా ముందే బాబు ఆలోచనలు

ఎపి ఐటి శాఖ మంత్రి లోకేశ్

-2

## దేశ ప్రగతిని చాటేలా కేంద్ర బడ్జెట్

బడ్జెట్‌పై చర్చలో కేంద్ర మంత్రి

రామ్మోహన్ నాయుడు

-2





## మున్సిపాలిటీలన్నీ మా ఖాతాలోకే

రెండు సంవత్సరాలుగా అసాధ్యమని భావించిన

ఎన్నో సమస్యలను తమ ప్రభుత్వం పరిష్కరించింది

కాంగ్రెస్‌కే ప్రజల మద్దతు

మంత్రి పొన్నంతో కలసి మీడియా

సమావేశంలో తుమ్మల

-2

## ఫోరెన్సిక్ కార్యాలయ దగ్ధంతో రుజువలన్నీ దగ్ధం

పలు కేసులపై తీవ్ర ప్రాభావం చూపే అవకాశం

ఫైర్ ఆఫీసర్ శ్రీదాస్ క్షేత్రస్థాయి పరిశీలన




హైదరాబాద్,ఫిబ్రవరి 7(అక్షరగళం ): హైదరాబాద్‌లోని ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీ కార్యాలయంలో చోటుచేసుకున్న అగ్నిప్రమాదం భారీ నష్టాన్ని మిగిల్చింది. నేర పరిశోధనలో అత్యంత కీలకమైన సాక్ష్యాధారాలను భద్రపరిచే చోట మంటలు చెలరేగడంతో, పలు కేసుల్లో సేకరించిన భౌతిక ఆధారాలు పూర్తిగా అగ్నికి ఆహుతయ్యాయి. ఈ ప్రమాదంపై డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ శ్రీదాస్ క్షేత్రస్థాయి పరిశీలన అనంతరం మీడియాతో మాట్లాడుతూ విస్తుపోయే వివరాలను వెల్లడించారు. మంటలు వ్యాపించిన తీరు, జరిగిన ఆస్తి నష్టం, కేసులపై పడే ప్రభావం గురించి ఆయన వివరించారు. ఈ అగ్నిప్రమాద తీవ్రత ఎంతలా ఉందంటే, సాక్ష్యాధారాలను భద్రపరిచిన గది మొత్తం పూర్తిగా కాలిపోయిందని శ్రీదాస్ తెలిపారు. విచారణలో ఉన్న పలు కేసులకు సంబంధించి సీజ్ చేసిన ప్రాపర్టీ మొత్తం ఈ ప్రమాదంలో ధ్వంసమైందని ఆయన పేర్కొన్నారు.

మిగతా 2లో



# పాక్‌కు బలూచ్ భయం

పాకిస్థాన్‌లోని బలూచిస్థాన్ ప్రావిన్సులో ఏకకాలంలో దాదాపు పన్నెండు జిల్లాల్లో బలూచ్ ఆర్మీ జరిపిన భీకరదాడుల్లో వందలాది ప్రాణాలు పోయాయి. 36మంది పౌరులు, 22మంది పాక్ భద్రతాసిబ్బంది ఈ దాడుల్లో మరణించారని, 197మంది బలూచ్ ఉగ్రవాదులను తాము మట్టుబెట్టామని పాక్ ప్రభుత్వం అధికారికంగా చెబుతున్నప్పటికీ, దాడుల తీవ్రత దృష్ట్యా సైనికుల మరణాలు అనేక రెట్లు ఉండవచ్చునని అంచనా. ఇప్పటికీ అక్కడక్కడ పరస్పరదాడులు జరుగుతున్నట్టుగా, ఇతర ప్రావిన్సులనుంచి వచ్చిన పాకిస్థానీలమీద స్థానికులు విరుచుకుపడుతున్నట్టుగా వార్తలు వెలువడుతున్నాయి. బలూచ్ లిబరేషన్ ఆర్మీ (బీఎల్‌ఏ)ను ఉగ్రవాద సంస్థగా గుర్తించిన నేపథ్యంలో, మంగళవారం ఐక్యరాజ్యసమితి కొన్ని పడిగట్టుపదాలతో ఈ ఘటనను ఖండించడంలో ఆశ్చర్యమేమీ లేదు. కానీ, బలూచ్ తిరుగుబాటు దారులను ఎదుర్కోవడం తమవల్ల కావడం లేదని పాకిస్థాన్ రక్షణమంత్రి ఖ్వాజా ఆసిఫ్ జాతీయ అసెంబ్లీలో వ్యాఖ్యానించడం ద్వారా తమ పరువు తామే తీసుకున్నట్టు అయింది.

విదేశీశక్తుల సాయంతోనే బలూచ్ ఆర్మీ రెచ్చిపోతోందని చెప్పకోవడం పాక్ పాలకులకు క్షేమకరం. ఎవరో ఆర్థికసాయం చేస్తున్నారని, అత్యాధునిక ఆయుధాలు అందిస్తున్నారని అనడం ద్వారా తమ వైఫల్యాన్ని, నష్టాన్ని చక్కగా సమర్థించుకోవచ్చు. పాకిస్థాన్‌లోని అతిపెద్ద ప్రాంతంలో స్వల్పసంఖ్యలో ఉన్న ఈ టెర్రరిస్టుల దగ్గర ఒక్కొక్కటీ రెండుకోట్లు విలువచేసే అధునాతన రైఫిళ్ళు, మెషీన్‌గన్లు, నైట్‌విజన్ పరికరాలు, థర్మల్ వెపన్స్ వంటివి ఉన్నాయని, పాకిస్థాన్ సైన్యం దగ్గర ఆ స్థాయివి లేనేలేవని, అందువల్ల ఢీకొట్టడం కష్టమవుతోందని ఆయన వ్యాఖ్యల సారాంశం. బీఎల్‌ఏ నాయకత్వం అఫ్ఘానిస్థాన్‌లో ఉన్నదని, ఆయుధాలు అమెరికావని ఆయన మాట్లాడారు. రెబెల్స్ విరుచుకుపడుతూంటే పాక్ ఆర్మీ పరుగులు తీస్తోందని సామాజిక మాధ్యమాల్లో సాగుతున్న ప్రచారం ఆయనను ఇబ్బంది పెట్టడం సహజం. తిరుగుబాటుదారుల దెబ్బకు పాక్‌సైనికులు మిలటరీ క్యాంపులు వదిలేసి పారిపోతున్నారంటూ ఖాళీగా ఉన్న ఆ స్థావరాలు, సైనికదుస్తులు, వివిధ పరికరాలు సోషల్ మీడియాలో ప్రచారమవుతున్నాయి. సరైన సమన్వయంతో, ఏకకాలంలో, అనేక ప్రాంతాల్లో భయానక దాడులు జరిపి వందమందికి పైగా శత్రువులను మట్టుబెట్టామని బలూచ్ ఆర్మీ చెప్పకుంటూంటే, పాక్ ఆర్మీ 'ఫిజికల్లీ హ్యాండీకాప్డ్' అయిపోయిందని స్వయంగా రక్షణమంత్రి చట్టసభలో అనడం విచిత్రం. బలూచ్ తిరుగుబాటుదారులకు భారత్ సహకరిస్తున్నదంటూ పాక్ పాలకులు విమర్శించడం, మనం ఖండించడం ఇప్పుడూ జరిగింది.

ఇటీవలి కాలంలో బీఎల్‌ఏ ప్రతిఘటన స్థాయిలోనూ, తీవ్రతలో మార్పు వచ్చింది. పాక్ భద్రతాబలగాలను లక్ష్యంగా చేసుకొని రెబెల్స్ వివిధరకాల దాడులు చేస్తున్నారు. ఆత్మాహుతిదాడులు గతంలోనూ ఉన్నవే కానీ, మహిళలను అధికంగా వినియోగించడం పెరిగిందని అంటున్నారు. గతవారం జరిగిన దాడుల్లో ఇద్దరు మహిళలు ప్రధానపాత్ర పోషించారంటూ బలూచ్ ఆర్మీ వారి ఫోటోలను, వివరాలను, వీడియోలను సైతం విడుదల చేసి ప్రపంచం దృష్టిని ఆకర్షించింది. వనరులదోపిడీ, అణచివేతను ఎదుర్కోవడానికి తమవారు నవ్వుతూ ప్రాణాలు వదిలేస్తున్నారంటూ ఆ సంస్థ చెప్పకుంటోంది.

మొత్తం పాకిస్థాన్‌లో నలభైశాతం భూభాగం ఉన్న ఈ ప్రావిన్సుని ఎందుకు అదుపుచేయలేపోతున్నామో పాకిస్థాన్ పాలకులు ఆలోచించాలి. అత్యంత విలువైన ఖనిజ సంపదతోపాటు, చమురు, సహజవాయువు, బంగారం ఇత్యాది భారీ నిల్వలున్న ఈ ప్రాంతాన్ని దోచుకోవడమే లక్ష్యంగా పాక్ పాలకులు ఆదినుంచీ వ్యవహరిస్తున్నారు. గనుల నిర్వహణతో పాటు, గ్వాదర్ నౌకాశ్రయాన్ని కూడా చైనా చేతుల్లో పెట్టి, అక్కడివరకూ చైనా–పాకిస్థాన్ ఎకనామిక్ కారిడార్‌ను నిర్మించుకొనేందుకు అనుమతించి బలూచ్‌లను మరింత రెచ్చగొట్టారు. బలూచిస్థాన్‌ను బలవంతంగా విలీనం చేసుకున్న పాకిస్థాన్ దానిని ఎన్నడూ తనది అనుకోలేదు. పాక్షిక స్వయంపాలనకు సైతం అనుమతించకుండా, ప్రజలు ఎన్నుకున్నవారిని కూలదోసి, తమ అనుకూలురని ప్రతిష్ఠించి, సైన్యంతో దానిని ఏలేందుకు ప్రయత్నించడమే ఈ పరిస్థితికి కారణం. పదేళ్ళకాలంలో పదివేలమంది బలూచ్‌లను మాయం చేసిన ఘనత పాక్ పాలకులది. గత ఏడాది మార్చిలో ఏకంగా ఒక రైలునే హైజాక్ చేసిన బలూచ్ ఆర్మీ, ఇటీవలి దాడితో తన శక్తిసామర్థ్యాలు మరింత హెచ్చినట్టుగా ప్రపంచానికి చాటగలిగింది.

# విజ్ఞానం సంగతేమిటి?




కొన్ని కీలక ఘటనలను గుర్తుంచుకోవటం అందరికీ అవసరమే! వ్యక్తుల జీవితాల్లోనూ, దేశాల చరిత్రల్లోనూ అలాంటి ఘటనలు తప్పనిసరిగా ఉంటాయి. స్వేచ్ఛ, సమానత్వం, సౌహార్దం అనే భావాలు రాజకీయాలకు పునాదులు కావాలని చాటిచెప్పిన ఫ్రెంచ్ విప్లవం (1789) అలాంటిదే. బ్రిటీషు వలసపాలనను ఎదిరించి స్వాతంత్ర్యాన్ని ప్రకటించుకున్న అమెరికన్ విప్లవమూ (1776) అలాంటిదే. రష్యన్ అక్టోబర్ (1917) విప్లవమూ అదే కోవలోదే. ఆ మూడు విప్లవాలు కలిగించిన భావాలు ఎన్నో ఎగుడుదిగుడులను చూసినా ప్రపంచాన్ని ఇప్పటికీ ప్రభావితం చేస్తూనే ఉన్నాయి. ఆధునిక రాజ్యాంగాలన్నీ ఈ భావాల ఆధారంగానే రూపొందాయి. ఇవన్నీ అందరికీ తెలిసిన అసాధారణ సంఘటనలు.

ఎంతో ప్రాచుర్యాన్ని సంపాదించుకున్న ఈ ఘటనలకు భిన్నమైనవీ ఉంటాయి. వాటికి ఇప్పుడిప్పుడే ప్రాధాన్యం లభిస్తోంది. 1820వ సంవత్సరం అలాంటి ఘటనకు సూచికగా మిగిలిపోయింది. ఆ ఏడాదిలో ప్రజలు విస్తృతంగా పాల్గొని ఎలాంటి విప్లవాన్నీ విజయవంతం చేయలేదు. కానీ ఒక మహా ఆర్థిక పరిణామానికి కొండగుర్తుగా మాత్రం అది నిలిచిపోయింది. ఆ ఏడాది నాటికి చైనా, భారత్ ఆర్థిక వ్యవస్థలు ప్రపంచంలో అగ్రస్థానాన్ని కోల్పోయాయి. యూరప్ ఆధిపత్యం అన్నింటా మొదలైంది. అమెరికా ఆ దిశగా అడుగులు వేయటమూ ఆరంభమైంది. ఎంతో ప్రగతితో, ఎన్నో యుద్ధాలతో, ఎన్నో విధాల దోపిడీలతో కాలచక్రం గిర్రున తిరిగింది. రెండు వందల ఏళ్లు గడిచాయి. 2020 నాటికి చైనా తన ఆర్థిక అగ్రస్థానాన్ని తిరిగి సంపాదించుకుంది. భారత్ కూడా ఆ దిశగా అడుగులు వేస్తోందనే అంచనాలే ఎక్కువగా ఉన్నాయి. ప్రపంచ వస్తుసేవల ఉత్పత్తిలో కాస్త అటూఇటుగా 60శాతం వాటాను ఆసియా ఖండం మళ్లీ సంపాదించుకుంది. కరెన్సీ కొనుగోలు శక్తిలో తేడాలను (పర్చేజింగ్ పవర్ పారిటీ) పరిగణనలోకి తీసుకుని లెక్కగట్టిన ఈ అంచనాలు ఎక్కువగా కనపడొచ్చు. ఇతరత్రా ప్రమాణాల ప్రకారం చూసినా ఆ పరిణామమే స్పష్టమవుతుంది. అందుకే ఆర్థికరంగాన ఆసియా జైత్రయాత్రపై ఇప్పుడెవరికీ అనుమానాల్లేవు. అధిక జనాభా (450 కోట్లు) వల్ల ఆసియా తలసరి ఆదాయాలు అమెరికా, యూరప్‌లతో పోల్చితే తక్కువగా కనపడొచ్చు. అవి కూడా వేగంగా మారుతున్నాయి. రోజుకు మూడు డాలర్ల కంటే తక్కువ ఆదాయం ఉన్న వ్యక్తులు ఆసియాలో ప్రస్తుతం 5శాతం లోపుగానే ఉన్నారు. చైనాలో 1980 నాటికి 75 నుంచి 80 శాతం ప్రజలు దారిద్ర్యరేఖకు దిగువన ఉండేవారు. 2010 వచ్చేసరికి వారి సంఖ్య 10 శాతానికి దిగువకు పడిపోయింది. 30 ఏళ్లలో ప్రజల జీవితాల్లో ఇంతటి మార్పు వచ్చిన సంఘటన ప్రపంచ చరిత్రలోనే లేదు. అమెరికా, యూరప్ చరిత్రల్లో ఏ దశలోనూ దీన్ని చూడలేం. ప్రజాస్వామ్య దేశాల్లో మాదిరి రాజకీయ, భావప్రకటనా హక్కులు లేకపోయినా, ప్రజల నుంచి వచ్చే నిరంతర ఒత్తిళ్లు నాయకులను ప్రభావితం చేసే పరిస్థితులు లేకపోయినా అనూహ్యమైన ఆర్థికప్రగతి అక్కడ సాధ్యమైంది.

ఒకవైపు ఆసియా ప్రజల నిజవేతనాలు గణనీయంగా పెరుగుతూ ఉంటే అమెరికాలో మాత్రం వాటిల్లో పెద్దగా ప్రగతిలేదు. ముఖ్యంగా 1973 నుంచి 2015 మధ్యకాలంలో నిజవేతనాల్లో (ద్రవ్యోల్బణ ప్రభావాన్ని తీసివేసిన తర్వాత లెక్కకట్టే నికర వేతనాలు) పెరుగుదల చాలా తక్కువగా నమోదైంది. 1973 వరకూ నిజవేతనాల్లో 91.3శాతం పెరుగుదల ఉంటే ఆ తర్వాత అది 11.1శాతానికే పరిమితమైంది. 1973 వరకూ ఉత్పాదకతలో (ప్రొడక్టివిటీ) పెరుగుదల 96.7 ఉంటే వేతనాల్లో ప్రగతి 91.3శాతంగా నమోదైంది. మనం ఘనంగా చెప్పుకునే ప్రపంచీకరణ యుగంలో (1973-2015) ఉత్పాదకతలో 73.4శాతం పెరుగుదల ఉంటే వేతనాలకు వచ్చేసరికి అది 11.1 శాతానికి పరిమితమవ్వటంతో.. ఎంతో అశాంతికీ అసంతృప్తికీ దారితీసింది. తయారీ రంగం కుంగిపోయింది. లక్షల ఉద్యోగాలు పోయాయి. విదేశీ ఉత్పత్తుల దిగుమతులు పెరిగాయి. ఉద్యోగాల కోసం వలసవచ్చిన ప్రజల నుంచి గట్టి పోటీ వచ్చింది. ఐటీ, ఫైనాన్స్, ఇన్సూరెన్స్, డిజిటల్ టెక్నాలజీ రంగాల్లో వేతనాల్లో పెరుగుదల ఉన్నా ఆసియా ప్రజలు వాటిల్లో ముందుండటం స్థానిక యువతను ఒత్తిళ్లకు గురిచేసింది. 2015 నాటికి అమెరికా అంతటా అభద్రతా భావమూ అసంతృప్తీ అలముకున్నాయి. అసమానతలూ విపరీతంగా పెరిగాయి. 1965లో కార్మికుడితో పోల్చితే సీఈఓ వేతనం 20 రెట్లు అధికంగా ఉండేది. 2013కు వచ్చేసరికి అది 296 రెట్లు అయింది. ఆదాయ అసమానతలకు దీనికి మించిన ఉదాహరణ లేదు. నివురుగప్పిన నిప్పులా ఉన్న ఈ పరిణామాలను ఆధారంచేసుకుని అమెరికాకు పూర్వవైభవాన్ని తెచ్చిపెడతాననీ, మళ్లీ పరిశ్రమలను తెరిపిస్తాననీ వాగ్దానం చేస్తూ డొనాల్డ్ ట్రంప్ మొదటిసారి అధికారంలోకి వచ్చారు. రెండోసారి ఆ నినాదాలతోనే ఎన్నికల్లో నెగ్గారు. ఆసియా ఆర్థిక జైత్రయాత్రను అడ్డుకోవటం ట్రంప్‌కు గానీ అమెరికా పాలకవర్గాలకు గానీ ప్రధాన లక్ష్యంగా మారినా అది సాధ్యమయ్యే పనిగా కనపడటంలేదు. ఇటీవల కాలంలో భారత్‌ను ఎన్నోరకాలుగా హేళనచేస్తూ మాట్లాడినా చివరికి వాణిజ్య ఒప్పందానికి అంగీకరించక తప్పలేదు. ఈ ఒప్పందం లోని విషయాలు ఇంకా పూర్తిగా వెల్లడికాకపోయినా అది అమెరికాకు అనుకూలంగా ఏకపక్షంగా ఉంటుందని ఏ విధంగానూ అనుకోలేం. ఆర్థికశక్తి.. రాజకీయాలను, ఇతర విధానాలను నిర్ణయిస్తుందని అనుకుంటే భారత్‌ను విస్మరించగలిగే స్థితిలో అమెరికా లేదు. యూరప్ పరిస్థితి కూడా అంతే. భారత్-యూరోపియన్ యూనియన్ మధ్య కుదిరిన వాణిజ్య ఒప్పందమే అందుకు నిదర్శనం. ఇక చైనాను నియంత్రించటానికి చేస్తున్న ఏ ప్రయత్నమూ ఇప్పటిదాకా ఫలించలేదు. అందుకే వాణిజ్యసుంకాల వ్యవహారంలో చైనాపై దూకుడును అమెరికా తగ్గించుకుంది. చైనా, భారత్‌లను కాదని వ్యవహారాలను నెగ్గుకురావటం అన్నివిధాలా కష్టంగా మారింది. యూరప్‌తోనూ, అమెరికాతోనూ వాణిజ్య ఒప్పందాలు కుదిరినంత మాత్రాన భారత్ ముందున్న సవాళ్ల తీవ్రత తగ్గిపోదు. లభించిన ఉపశమనంతో ఉప్పొంగిపోయే పరిస్థితీ లేదు. వస్తు తయారీ, విద్య, ఆరోగ్యం, కృత్రిమమేధా రంగాల్లో, పర్యావరణ పరిరక్షణలో చైనాతో పోల్చితే భారత్ పురోగతి చక్కగా ఉందని చెప్పుకునే పరిస్థితి లేదు. తయారీరంగాన్నే తీసుకుంటే 2010 నుంచి ఇప్పటివరకూ జీడీపీలో దాని వాటా 15-16శాతం మధ్యే అటూఇటూ తిరుగుతోంది. చైనాలో అది ఇప్పటికీ దీనికి రెట్టింపు ఉంది. విద్య, ఆరోగ్య రంగాల ఖర్చులో ఎదుగుబొదుగు లేకుండానూ.. కొన్ని సందర్భాల్లో తగ్గుదల కూడా కనపడుతోంది. కేంద్ర బడ్జెట్‌లో పాఠశాల విద్యకు 2014-15లో 3.07శాతం కేటాయింపులు ఉంటే అవి 2024-25 నాటికి 1.53శాతానికి పడిపోయాయి. ఉన్నత విద్యారంగంలోనూ (1.06శాతం నుంచి 1శాతం) ఇదే కనపడుతుంది. ఆరోగ్యరంగం కూడా అంతే. 2014లో రెండుశాతం ఉన్న కేటాయింపులు 2026కు వచ్చేటప్పటికీ 1.99శాతం అయ్యాయి. పన్ను వసూళ్లలో కూడా పెద్దగా ప్రగతి కనపడటం లేదు. జీడీపీలో పన్నుల శాతం 10 నుంచి 12 శాతానికి మించటం లేదు. చైనాలో అది 17 నుంచి 19 శాతం దాకా ఉంది. పన్ను వసూళ్లలో ఎదుగుదల లేకపోవటంతో అప్పులూ తగ్గటం లేదు. 2014లో కేంద్రం చేసే ఖర్చులో 30శాతం డబ్బు అప్పుగా తీసుకున్నదే ఉంటే, 2026కు వచ్చేటప్పటికీ 31.7 శాతమైంది. ఏ రంగం తీసుకున్నా 2014 నుంచి ఇప్పటివరకూ ఇదే పరిస్థితి కనపడుతోంది. మౌలిక మార్పులంటూ పెద్దగా కనపడవు. ఆస్తుల కల్పనకు పెట్టే ఖర్చు మాత్రం కేంద్ర బడ్జెట్‌లో పెరుగుతోంది. పన్నెండేళ్ల క్రితం అది 2 లక్షల కోట్లు ఉంటే ఈ ఏడాది బడ్జెట్‌లో దాన్ని 12 లక్షల కోట్లకు పెంచారు. ఈ పెరుగుదలతో కొన్ని మౌలిక సదుపాయాల విస్తరణ, ఆస్తుల కల్పన జరుగుతున్నప్పటికీ అంతర్జాతీయ మార్కెట్‌లో నూటికి నూరుపాళ్లూ భారత్ ఉత్పత్తులివీ అని చెప్పుకొనే పరిస్థితి ఇంకా రాలేదు. అప్పటికే విదేశాల్లో అభివృద్ధై అందుబాటులో ఉన్న శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుని ఉత్పత్తి చేస్తున్న వస్తువులే ఎక్కువ. సొంతంగా శాస్త్ర, సాంకేతిక ఆవిష్కరణలు లేకుండా స్వదేశంలో ఎన్ని వస్తువులను తయారుచేసినా, విడిభాగాల అమరికలో ఎంత నైపుణ్యాన్ని సాధించినా విశ్వగురువు స్థానాన్ని సంపాదించలేం. మొబైల్ ఫోన్ల తయారీలో ప్రపంచంలోనే మనం రెండో స్థానంలో ఉన్నాం. కానీ ఏ ఫోనునీ భారత్ ఆవిష్కరించిన సాంకేతిక పరిజ్ఞానంతో తయారైందని చెప్పుకోలేం. ప్రపంచ ఆర్థికవ్యవస్థలో 1820 నాటికి ఉన్న అగ్రస్థానాన్ని చైనా తిరిగి సాధించటమే గాక, దాన్నింకా పెంచుకుని విస్తృతపరచుకుంటోంది. భారత్ ఆ దిశగా లక్ష్యాన్ని చేరాలంటే చేయాల్సింది చాలానే ఉంది. ఆ వైభవం అంత తేలికగా రాదు. రాజకీయ చతురతతో పాటు ఆర్థిక ప్రగతి ఫలాలను అందరికీ అందేలా చూడాలి. భిన్నమతాలు, భిన్న భాషలు, భిన్న సంస్కృతులను సమన్వయం చేసుకుంటూ, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుంటూ వ్యవహరించటం చాలా సంక్లిష్టతతో కూడినది. చైనాకు ఇన్ని సంక్లిష్టతలు లేవు. ఇంతగా సమన్వయతలను సాధించాల్సిన అవసరమూ లేదు. కేంద్రీకృతపాలన చుట్టూ చైనా చరిత్ర తిరిగింది. భారత చరిత్ర వికేంద్రీకరణ పాలన చుట్టూ తిరిగింది. ఆ వికేంద్రీకరణ వల్లే ఇన్ని భాషలూ, ఆ భాషలాధారిత సంస్కృతీ, సాహిత్యాలూ ఇక్కడ వెలుగొందాయి. దీన్ని గుర్తించకుండా కేంద్రీకృతంగా ఏది రుద్దినా సాధించేది తక్కువ.. నష్టపోయేది ఎక్కువ! రాష్ట్రాలకు రావాల్సిన నిధులను రాకుండా చేయటం... కేంద్ర పథకాల్లో రాష్ట్రాల వాణిని తగ్గించటం మన చరిత్రగతికే విరుద్ధం! సెస్సులు, సర్‌చార్జీల పేరుతో నిధులను పెంచుకుంటూ రాష్ట్రాలకు పంచాల్సిన పన్ను ఆదాయాల నుంచి వాటిని మినహాయించటం ఈ ఏడాది నుంచైనా పోతుందని అనుకుంటే అవి మరో అయిదేళ్లు కొనసాగనున్నాయి. 16వ ఆర్థిక సంఘం కూడా కేంద్రం కోరుకున్న విధంగానే ఆ విషయంలో సిఫార్సులు చేసింది. ఆ విధంగా వద్దని రాష్ట్రాలు చేసిన విజ్ఞప్తులను పట్టించుకోలేదు. కేంద్రం వసూలుచేసే ప్రతిరూపాయిలో 11 పైసలు సెస్‌లూ, సర్‌చార్జీల రూపేణా మరో అయిదేళ్లూ కొనసాగుతాయి. కేంద్రం వసూలు చేసే పన్నుల్లో రాష్ట్రాల వాటా 45 నుంచి 50శాతానికి పెంచాలన్న డిమాండునూ పరిగణనలోకి తీసుకోలేదు.

చరిత్రలో ఒకనాటి ఉన్నత స్థానాన్ని అందుకోటానికి అన్ని దేశాలకు అవకాశం రాదు. చైనా, భారత్‌లకు ఈ శతాబ్దంలో అది లభించింది. దురాక్రమణలతో, స్థానిక జాతుల హననంతో, వలస దోపిడీలతో అవి ఒకనాడు ఆ స్థానాన్ని పొందలేదు. పాశ్చాత్య దేశాలు మాత్రం ఆ స్థానాన్ని అలాగే దక్కించుకున్నాయి. పూర్వవైభవం సాధించాలంటే హిందూత్వ ఆధిక్యతను, ఆధిపత్యాన్ని పదేపదే వల్లెవేయటం వల్ల ప్రయోజనం ఉండదు. సుదీర్ఘ చరిత్రలో మనకు బలాలుగా నిలబడ్డ వాటిపైనే ఆధారపడాలి. ఆధునిక ప్రపంచం అందించిన వైజ్ఞానిక దృష్టిని అలవర్చుకోవాలి. సొంత ఆవిష్కరణల్లోనూ ముందుకు వెళ్లాలి.


# అడ్డగోలు ప్రచారానికి మూల్యం తప్పదు!

తె(గు)లుగు మీడియా, తెలంగాణ వ్యతిరేక మీడియా, పచ్చ మీడియా, ఆంధ్రా మీడియా ఆగడాలు మితిమీరిపోతున్నాయి. దేశవ్యాప్తంగా ఉన్న మీడియాకు, తెలంగాణలోని ఓ వర్గం మీడియాకు నక్కకు నాకలోకానికి ఉన్నంత తేడా ఉన్నది. అసలు దీనిని మీడియా అనడం కంటే తెలంగాణకు, కేసీఆర్‌కు వ్యతిరేక కూటమి అనడం ఉత్తమం. తెలంగాణ రాష్ట్రం సాధించిన పార్టీ బీఆర్ఎస్. అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా బీఆర్ఎస్ అంటే తెలంగాణ ఇంటి పార్టీ. ప్రజలు కూడా ఏ పార్టీకి ఓటేస్తావ్ అంటే తెలంగాణ పార్టీకి అంటారు. కాంగ్రెస్ పార్టీ పది మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను లాక్కుని బీఆర్ఎస్‌ను దెబ్బతీయాలని చూసింది. కానీ ఆ పదిమంది ఎమ్మెల్యేలను చేర్చుకున్నట్టు చెప్పుకోలేని దారుణమైన పరిస్థితి కాంగ్రెస్‌ది. కాంగ్రెస్‌లో చేరినట్టు చెప్పుకోలేని దిక్కుమాలిన దుస్థితి ఆ ఎమ్మెల్యేలది. బీఆర్ఎస్‌ను దెబ్బతీయడం సాధ్యం కాదని తేలినందున కాంగ్రెస్ నేతలు బీఆర్ఎస్ నేతలను అక్రమ కేసులతో వేధించడమే పనిగా పెట్టుకున్నారు. స్వతహాగా తెలంగాణ వ్యతిరేక శక్తులు, ఓ వర్గం మీడియా వంత పాడుతున్నాయి. కాంగ్రెస్‌కు తెలంగాణ వ్యతిరేక మీడియా అండ దొరకడంతో విశృంఖలత్వం పెరిగిపోయింది. కాళేశ్వరం కమిషన్, ఫోన్‌ట్యాపింగ్, ఫార్ములా ఈకార్ రేస్ సిట్‌ల పేరుతో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం మసిపూసి మారేడు కాయ చేస్తున్నది. గడచిన 75 ఏండ్ల తెలంగాణ చరిత్రను పరిశీలిస్తే 1950 తర్వాత ఈ నేల మీద పుట్టినవారంతా పోరాటగాథలు వింటూ ఎదిగిన వారే. మరో రకమైన కథలు చూస్తూ పెరిగిన వారు ఎవరూ ఈ ప్రాంతంలో ఉండరు. 1946 నుంచి 1951 వరకు తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం, 1952లో ముల్కీ ఉద్యమం, తెలంగాణ




ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం, 1969 తెలంగాణ ఉద్యమం, ఆ తర్వాత మరెన్నో ఉద్యమాలను చూసిన నేల ఇది. తెలంగాణది నిరంతరం పోరాటమే. పోరాటమే తెలంగాణ ఊపిరి. నరనరాన పోరాటాన్ని పుణికిపుచ్చుకున్న తెలంగాణ సమాజాన్ని లీకులు, ఫేకులతో బురిడీ కొట్టించాలనుకునే మీడియా, కాంగ్రెస్ సర్కారు తీరు ఆత్మహత్యాసదృశ్యమే. భవిష్యత్తులో దాని ఫలితం కూడా వారికి అశనిపాతమే. కాంగ్రెస్ జిమ్మిక్కుల పాలనకు, వంత పాడుతున్న బంటు మీడియా మూల్యం చెల్లించుకోక తప్పదు. రాష్ట్రంలో ప్రశ్నించే వారిపై కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ కేసులు పెడుతూ భయపెట్టాలని చూస్తున్నది. ప్రజాస్వామ్యంలో ప్రజల పక్షాన పోరాడటానికి ప్రతిపక్ష నాయకులకు అవకాశం ఉంటుంది. అందుకే వారు నిరంతరం పాలక పక్షాన్ని ప్రశ్నిస్తూనే ఉంటారు. అదే కోవలో నేడు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు, 421 హామీలు అమలు చేయాలని ప్రజల తరఫున ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాక ముందు రైతు భరోసా కింద రైతులకు ఎకరాకి రూ.15 వేలు ఇస్తామని చెప్పి నేడు రూ.12 వేలు ఇస్తామని అంటున్నది. రేవంత్ సర్కార్ ఇస్తామన్న హామీల గురించి అడిగితే అక్రమ కేసులతో కోర్టుల చుట్టూ తిప్పుతున్నది. అయినా ప్రజల వైపు మాట్లాడుతూ ప్రజల కోసమే పనిచేస్తున్నారు బీఆర్ఎస్ నాయకులు. పదేండ్లపాటు రాష్ట్రాన్ని ఏలిన కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం ఏనాడూ ఇలా కక్ష సాధింపు చర్యలకు పాల్పడలేదు. గతంలో పార్టీ ఫిరాయింపులను వ్యతిరేకించిన కాంగ్రెస్ నేడు బీఆర్ఎస్ పార్టీపై గెలిచిన ఎమ్మెల్యేలను చేర్చుకుని రాజకీయాలు చేస్తున్నది.

ఇలా కాంగ్రెస్ చేస్తున్న నిరంకుశ విధానాలను ఎత్తి చూపితే అక్రమ అరెస్టులు చేస్తున్నది. రాష్ట్రంలో అధికార పార్టీ ఎమ్మెల్యేలు, మంత్రులు ఎవరు ఎక్కడ పర్యటించినా అక్కడి ప్రతిపక్ష నేతలను ముందస్తు హౌస్ అరెస్టులు చేస్తున్నది. ప్రజాస్వామ్య దేశంలో ప్రజా నాయకుల హక్కులు హరిస్తున్నది. ప్రభుత్వ వైఫల్యాలపై సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన వారిపై అక్రమ కేసులు పెడుతున్నది. ఇప్పటివరకు కూడా రైతులకు పూర్తి స్థాయిలో రైతు రుణమాఫీ కాలేదు. కార్ రేస్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావుపై అసూయతో ఏసీబీ, ఈడీ దాడులు చేసినా కేసీఆర్ ధాటికి కాంగ్రెస్ ప్రభుత్వం నిలువలేకపోయింది. సర్పంచ్ ఎన్నికలలో బీఆర్ఎస్ హవా కొనసాగింది. ప్రజలలో బీఆర్ఎస్ బలపడుతున్నదని ఓర్వలేక నెపంతో ఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర్ఎస్ అగ్రనేతలు హరీశ్‌రావు, కేటీఆర్‌లను విచారణకు పిలిచింది. ఫోన్ ట్యాపింగ్ కేసులో పస లేకున్నా బీఆర్ఎస్‌ను బదనాం చేయాలని కాంగ్రెస్ చూస్తున్నది. త్వరలో జరుగబోయే మున్సిపల్ ఎన్నికలలో బీఆర్ఎస్ గ్రాఫ్ తగ్గించాలని ప్రయత్నిస్తున్నది. సింగరేణి టెండర్లలో జరుగుతున్న అవినీతిపై మాట్లాడితే నోటీసులు విచారణల పేరుతో బీఆర్ఎస్ నాయకులను భయపెట్టాలని చూస్తున్నది. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలపై కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని తప్పుడు కేసులు పెట్టినా వారు ప్రజలలోనే ఉంటారు.. ప్రజల తరఫున పోరాడుతారు. కేసీఆర్ సైన్యాన్ని కాంగ్రెస్ పార్టీ పాలకులు అణచివేయాలని చూస్తే బీఆర్ఎస్ మరింత బలమైన గళం వినిపిస్తుంది.



తెలుగు దిన పత్రిక https://aksharagalam.com
అక్షరగళం
నిజం..నిర్భయంగా
గ్రేటర్ -హైదరాబాద్

## నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటా..

**- ఐదో వార్డు అభ్యర్థి పాపిశెట్టి రాము**



**ఆమనగల్లు, ఫిబ్రవరి 07 (అక్షర గళం):** నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వార్డు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించే నాయకుడినని 5వ వార్డు బీఆర్ఎస్ అభ్యర్థి పాపిశెట్టి రాము అన్నారు. శుక్రవారం స్థానిక నాయకులతో కలిసి వార్డు పరిధిలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాపిశెట్టి రాము మాట్లాడుతూ.. 11న జరిగే ఎన్నికలలో కారు గుర్తుకు ఓటువేసి తనను కౌన్సిలర్ గెలిపించాలని అభ్యర్థించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాలను మోసం చేసిందన్నారు. ప్రతి ఏడాది ఉద్యోగాలు భర్తీ చేసేందుకు జాబ్ క్యాలెండరు ఇస్తామని చెప్పి మాట తప్పిందని ఆరోపించారు. కార్యక్రమంలో సింగంపల్లి సర్పంచ్ సత్యానారాయణ, శృతిలయ కల్చర్ అకాడమీ చైర్మన్ దార్ల చిత్తరంజన్ దాస్, శ్రీను నాయక్, లండం యాదయ్య, చలిచీమల సతీష్, జంతుక కిరణ్, పూసల భాస్కర్, ధార యాదయ్య, కార్తీక్, శ్రీరాములు, రాఘవేందర్, చింటూ, భరత్, శివ, కృష్ణ, జంగయ్య తదితరులు ఉన్నారు.

# అంబీర్ చెరువు వద్ద అమ్ముకునే చిరువ్యాపారులకు అన్యాయం చేయకుండా అభివృద్ధి చేయాలి

**సిపిఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలభిందెల శ్రీనివాస్**



**అక్షర గళం, కుత్బుల్లాపూర్ :** ప్రగతి నగర్ అంబీర్ చెరువు వద్ద అమ్ముకునే చిరువ్యాపారులకు అన్యాయం చేయకుండా అభివృద్ధి చేయాలని సిపిఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలభిందెల శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాంపేట్ సర్కిల్ రాజరికం కాదు అని హైడ్రా కమిషనర్ రంగనాథ్ రాజు కాదు అని ఇది ప్రజాస్వామ్యం కనుక ప్రజలకు సమాధానం చెప్పాలని అన్నారు. ప్రగతి నగర్ అంబీర్ చెరువులో గుర్రపు డెక్కలు పెరుగుతున్నాయి, దాని వల్ల దోమల బెడద అధికామౌతుందని, మొట్ట మొదట భారత కమ్యూనిస్ట్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించిన తరువాత అందరు నిరసనలు చేయడం ప్రారంభించారన్నారు. నిజాంపేట్ బండారు లే ఔట్ మునిగినప్పుడు అప్పటి మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ అంబీర్ చెరువును మినీ ట్యాంక్ బండ్ చేస్తాను అని చెప్పారు. అలాగే మూడు సార్లు గెలిచి ఎమ్మెల్యే వివేక్ కొంత మున్సిపల్ ఫండ్ పెట్టారు. ఆది టెండర్లకు జేబు నిండ దానికి ఉపయోగపడింది. కానీ మినీ ట్యాంక్ బండ్ కాలేదు అని అన్నారు. ఒకవేళ ఆలా అంటే ఆది ప్రజాస్వామ్యం కాదు, అలాగే బీఆరెస్ ప్రభుత్వం సమయంలో అలాగే వారి ప్రభుత్వంలో చోటా మోటా లీడర్ల చిరు వ్యాపారుల వద్ద డబ్బులు వసూలు చేసుకునే వారు అని అన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో కొంత మంది చోటా లీడర్లు కాంగ్రెస్ ప్రభుత్వం, ఇంచార్జ్ కోలన్ హనుమంత రెడ్డి పేరు చెప్పి వసూలు చేసే ప్రయత్నం చేస్తున్నారు.అని అన్నారు. ఆది చూసిన బీఆరెస్ లీడర్లు అంబీర్ చెరువును అడ్డం పెట్టుకొని అధికారులకు చిరు వ్యాపారుల పై పిర్యాదు చేస్తున్నారు అని అన్నారు. అంబీర్ చెరువుతో పాటు తుర్క చెరువు, పాపయ్య కుంట, కొత్త కుంట, బాచుపల్లి మండల పరిధిలోని అని చెరువులు కుంటలు కాపాడి అభివృద్ధి చేయాలనీ హైడ్రా కమిషనర్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. కానీ కొంత మంది వ్యక్తులు మేమే అభివృద్ధి చేస్తున్నాము అని కాలర్ ఎగరవేస్తున్నారు అని, ఒక వ్యక్తి చేస్తే ఏ పని కాదు అని అందరూ కలిసి చేస్తేనే అభివృద్ధి అవుతుంది అని అన్నారు రెక్కాడితే గాని డొక్కాడని చిరు వ్యాపారుల పొట్ట కొట్టకుండా వారికీ ప్రత్యన్యాయం సదుపాయాలు ఏర్పాటు చేసిన తరువాత వారిని అంబీర్ చెరువు నుండి ఖాళీ చేయించడం ప్రభుత్వ బాధ్యత అని అన్నారు. అలాగే నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ గా వచ్చిన గోపి ఐఏఎస్ వెజ్, నాన్ వెజ్ మార్కెట్ కోసం కొంత స్థలాన్ని కావాలని బాచుపల్లి మండల తహసీల్దార్ కీ ఒక లెటర్ పెడితే నిజాంపేట్ సర్వే నెంబర్ 87లోని స్థలాన్ని ఇచ్చారు. దానికీ ఫెన్సింగ్ వేస్తుంటే నిజాంపేట్ స్థానిక ఎస్సీలు అట్టి స్థలం మాది అని కోర్టులో కేసు నడుస్తుంది అని చెప్పగా అట్టి స్థలంలో మార్కెట్ నిర్మాణ పని ఆపివేయడం జరిగిందన్నారు. అంబీర్ చెరువు కబ్జా కాకుండా కాపాడి, అభివృద్ధి చేయాలన్నారు. ఇప్పుడు అదే స్థలం చేపలు అమ్మే వారికీ చూపిస్తున్నారు. ఇప్పుడు అధికారులు చూపెడుతున్న స్థలం గతంలో వెజ్ మార్కెట్ కు కేటాయించింది. దాని ఎదురుగా వున్న స్థలం నాన్ వెజ్ మార్కెట్కు కేటాయించిన్న స్థలం. అందులో చాలా కాలంగా అసాంఘిక కార్యక్రమలు అంటే మందు అమ్మే బెల్టు షాప్ నడిపిస్తున్నారు అని నిజాంపేట్లో అందరికి తెలిసిన విషయమే అయినా అధికారులు పట్టించుకోరు అని అన్నారు. వెంటనే చిరు వ్యాపారులకు న్యాయం చేయాలనీ లేని పక్షంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమలు చేస్తాము అని హేచ్చరించారు.

## ఉండమ్మా బొట్టు పెడతాం ఓట్లు వేసి ఆశీర్వాద్ ఇస్తాం



**12వ వార్డు కౌన్సిలర్ మిరియాల శ్రీనివాస్ రెడ్డి ప్రభావతి ని ఆదరిస్తున్న మహిళలు**

**కల్వకుర్తి ఫిబ్రవరి 7 (అక్షర గళం):** ఆశీర్వదించండి అభివృద్ధి చేసి చూపిస్తామని కాంగ్రెస్ పార్టీ 12వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి మిరియాల శ్రీనివాస్ రెడ్డి ప్రభావతి ఓటర్లను అభ్యర్థించారు శనివారం కల్వకుర్తి పట్టణంలో విద్యానగర్ 12 వ వార్డులో ఇంటింటికి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు ఈసారైనా అవకాశం ఇవ్వండి అన చెయ్యి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను ఓట్లు వెయ్యాలని అడిగారు. ప్రతి ఇంటి నుండి మహిళలను ఆదరిస్తూ ఓట్లు వేస్తామని ఆశీర్వదిస్తున్నారు 12వ వార్డులోని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అభివృద్ధి పరిచారని అభివృద్ధిని ఆకాంక్షించి గెలిపించాలని ఆదర్శ వార్డుగా తీర్చి దిద్దుతానని ఎల్లవేళలా అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని పేర్కొన్నారు వార్డులోని ప్రజల ఆదరణతో గెలుపే ధ్యేయంగా ముందు వరుసలా ఉన్నారు. మిరియాల శ్రీనివాస్ రెడ్డి ప్రభావతి గెలుపు ఖాయమని కాలనీవాసులు చర్చించుకుంటున్నారు ప్రచార కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కాయతి విజయ్ కుమార్ రెడ్డి కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మిర్యాల శ్రీనివాస్ రెడ్డి పుస్తకాల రాహుల్ పార్టీ కార్యకర్తలు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ..



**ఆమనగల్లు, ఫిబ్రవరి 07 (అక్షర గళం):** విద్యార్థులు చిన్నతనం నుంచే నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని ఆమనగల్లు మండల ఎంఈఓ పాండు అన్నారు. శనివారం పాఠశాలలో విద్యార్థులకు స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గా వైష్ణవి, డిఈఓగా శ్వేత, ఎంఈఓ నవ్య, జిసిడిఓగా శ్వేత స్టేట్ జిసిటిఓగా గంగోత్రి, ఎస్ఓగా శ్రావణి మరియు విద్యార్థులు ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించి అందరిని ఆకట్టుకున్నారు. కృషి, పట్టుదల, క్రమశిక్షణ ఉంటే జీవితంలో సాధించలేనిది ఏదీ ఉండదని ఎంఈఓ పాండు విద్యార్థులకు సూచించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కస్తూర్బా గాంధీ పాఠశాల ఎస్ఓ పద్మజ్యోతి తో కలిసి బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మీ సమస్యలు తీర్చడమే నా బాధ్యత

**తొమ్మిదో వార్డు అభ్యర్థి మహేష్**



**ఆమనగల్లు, ఫిబ్రవరి 07 (అక్షర గళం):** వార్డులో ప్రతి ఇల్లు, ప్రతి ఓటూ విలువైనదే కాదు, బాధ్యత కూడా.. నేను ఎర్రవోలు మహేష్ మీ ముందుకు రావడానికి కారణం, ఈ వార్డు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్నా అభివృద్ధి ఇంకా పూర్తి కాలేదు. రోడ్లు, డ్రెయినేజీలు, వీధి దీపాలు రాజకీయాల వాగ్దానాలుగా మిగిలిపోయాయి. నేను గెలిస్తే ఈ పనులు వేగంగా చేయించడం మాత్రమే కాదు, కేంద్ర పథకాల్ని నేరుగా వార్డు వరకు తీసుకొస్తా రాజకీయాలు కాదు, పనులు మాట్లాడాలి. మీ ఆశలు, మీ సమస్యలు నా బాధ్యత. మీ ఓటు నా చేతిలో పెట్టేది కేవలం గెలుపు కాదు, మీ కుటుంబాల భవిష్యత్... సేవచేయడానికి ఒక్క అవకాశం ఇవ్వండి.

## కాంగ్రెస్ ప్రజాపాలనతోనే అభివృద్ధి

**తొమ్మిదో వార్డు అభ్యర్థి గుర్రం కేశవులు**



**ఆమనగల్లు, ఫిబ్రవరి 07 (అక్షర గళం):** కాంగ్రెస్ అందిస్తున్న ప్రజాపాలనతోనే అభివృద్ధి జరుగుతుందని తొమ్మిదో వార్డు కాంగ్రెస్ అభ్యర్థి గుర్రం కేశవులు అన్నారు. శనివారం తొమ్మిదో వార్డులోని శ్రీకాంత్ కాలనీ, వెంకటగిరి, పోస్ట్ ఆఫీస్ కాలనీ, విద్యానగర్ కాలనీలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పేదల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి, స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో వార్డు అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. వార్డుల్లో అనేక సమస్యలు ఉన్నాయని, ఆ సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

## కార్మికుల భద్రత, సంక్షేమానికి అన్ని విభాగాలు సమన్వయంతో కలిసి పనిచేయాలి నార్సింగి ఏసీపీ రమణ గౌడ్



**అక్షర గళం, నార్సింగ్ :** . కార్మికుల భద్రత, సంక్షేమానికి అన్ని విభాగాలు సమన్వయంతో కలిసి పనిచేయాలని నార్సింగి ఏసీపీ రమణ గౌడ్ సూచించారు నిర్మాణ రంగంలో పనిచేస్తున్న అసంఘటిత కార్మికుల సంక్షేమం, భద్రతను దృష్టిలో ఉంచుకొని కొల్లూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని మైహోమ్ సాయుక్ క్లబ్ హౌస్ వద్ద శనివారం అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నార్సింగి ఏసీపీ రమణ గౌడ్ మాట్లాడుతూ నిర్మాణ ప్రాంగణాల్లో పనిచేసే కార్మికుల వివరాలను తప్పనిసరిగా నమోదు చేయాలని అన్నారు.నిర్మాణాల వద్ద నిర్దేశిత చట్టబద్ధమైన విధానాలు, భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలన్నారు. కార్మికులకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, హక్కులపై వారికి వివరించారు.కొల్లూరు ఎస్ హెచ్ఓ గణేష్ పటేల్ మాట్లాడుతూ ప్రతీ కార్మికుడికి సురక్షితమైన పని వాతావరణం కల్పించడం కాంట్రాక్టర్ల బాధ్యతన్నారు. ఈ విషయంలో పోలీస్ శాఖ నుండి పూర్తి సహకారం ఉంటుందన్నారు.ఈ సమావేశంలో కొల్లూరు ఇన్ స్పెక్టర్ గణేష్ పటేల్, కొల్లూరు పోలీస్ సిబ్బంది, కార్మిక శాఖ అధికారులు, వివిధ నిర్మాణ సంస్థల ప్రతినిధులు, హెచ్ఆర్, సెక్యూరిటీ మేనేజర్లు, కాంట్రాక్టర్లు, 500 మంది కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు

**సీఐ జానకిరాంరెడ్డి**



**ఆమనగల్లు, ఫిబ్రవరి 07 (అక్షర గళం):** మున్సిపాలిటీ ఎన్నికల్లో నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని ఆమనగల్లు సీఐ జానకిరాంరెడ్డి అన్నారు. శనివారం పట్టణ కేంద్రంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించడంలో ప్రజలకు పూర్తి భరోసా కల్పించడానికే ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, సమస్యాత్మక వార్డులపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో అభివృద్ధిని ఆకాంక్షించి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి

**కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**
**16వ వార్డు అభ్యర్థి పసుల లలితను గెలిపించండి**



**కల్వకుర్తి ఫిబ్రవరి 7 (అక్షర గళం):** ప్రజా పాలన ప్రభుత్వంలో ప్రజలకు సంక్షేమం అభివృద్ధి మున్సిపాలిటీలలో మౌలిక వసతులు కల్పిస్తున్నామని ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 22 వార్డుల అభ్యర్థులను గెలిపించాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు శనివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా 16వ వార్డులో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు గత రెండున్నర సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో ప్రభుత్వం ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి మన ప్రాంతానికి చెందిన సీఎం ఈ ప్రాంత అభివృద్ధి కోసం కోట్లాది రూపాయలు నిధులు విడుదల చేసి కల్వకుర్తి అభివృద్ధి కోసం ఎంతో ప్రాధాన్యతను ఇచ్చారని కల్వకుర్తి ముంచిపాలిటీ కోసం 70 కోట్లు వెచ్చించి అండర్ డ్రైనేజ్ సిసి రోడ్ల నిర్మాణ పనులు ప్రజల అహల్లాద వాతావరణం కోసం జిమ్ములు పార్కులు ఏర్పాటు చేశామని అభివృద్ధిని ఆకాంక్షించి 16వ వార్డు కౌన్సిలర్ గా పోటీ చేస్తున్న పశువుల లలితను భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు అనంతరం పదవ వార్డు కౌన్సిలర్ లలిత మాట్లాడుతూ అవకాశం ఇస్తే ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో 16వ వార్డు రూపురేఖలు మారుస్తామని ఆదర్శవంతంగా తీర్చి దిద్దుతామని ఓటర్లను ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి బృంగి ఆనంద్ కుమార్ రత్నమాల మార్కెట్ కమిటీ డైరెక్టర్ రమాకాంత్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు గాదెల రామకృష్ణ బాలా గౌడ్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ప్రజలందరూ స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి

**ఐడిఏ బొల్లారం ఇన్‌స్పెక్టర్ రవీందర్ రెడ్డి**



**అక్షర గళం, ఐడీఏ బొల్లారం :** ప్రజలందరూ శాంతియుత వాతావరణంలో స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఐడిఏ బొల్లారం ఇన్స్పెక్టర్ రవీందర్ రెడ్డి కోరారు. రానున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో శనివారం ఐడీఏ బొల్లారం పోలీస్ స్టేషన్ పరిధిలోని గడ్డపోతారం గ్రామంలో పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఐడీఏ బొల్లారం పోలీస్ సిబ్బంది, ఏఆర్ సిబ్బంది కలిసి గ్రామంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ హెచ్ ఓ మాట్లాడుతూ శాంతిభద్రతలను కట్టుదిట్టంగా అమలు చేయడంతో పాటు, ప్రజల్లో భద్రతాభావాన్ని పెంపొందించడానికి , విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. ప్రస్తుతం గ్రామంలో పరిస్థితి ప్రశాంతంగా ఉందని పేర్కొన్నారు.

## పోలీస్ సిబ్బంది తమ ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలి

**ఆర్ఎన్‌సీ హాస్పిటల్ ప్రముఖ న్యూరాలజిస్ట్ డాక్టర్ సి. రమేష్**




**అక్షర గళం, బాలానగర్:** నిరంతరం పని ఒత్తిడిలో ఉండే పోలీస్ సిబ్బంది తమ ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆర్ఎన్‌సీ హాస్పిటల్ ప్రముఖ న్యూరాలజిస్ట్ డాక్టర్ సి. రమేష్ సూచించారు. శనివారం బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసులకు 'స్ట్రోక్ (పక్షవాతం) నివారణా మార్గాల' పై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన పలు కీలక అంశాలను వివరించారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసులు ఎదుర్కొనే మానసిక, శారీరక ఒత్తిడి వారిని స్ట్రోక్ బారిన పడేలా చేసే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. స్ట్రోక్ వచ్చే ముందు కనిపించే ప్రాథమిక సంకేతాలను ఎలా గుర్తించాలో వివరించారు. స్ట్రోక్ వచ్చిన మొదటి కొన్ని గంటలు అత్యంత కీలకమని, సకాలంలో చికిత్స అందిస్తే ప్రాణాపాయం నుంచి తప్పించుకోవచ్చని తెలిపారు. ఆహారపు అలవాట్లు, క్రమం తప్పని వ్యాయామం, సరైన విశ్రాంతి ద్వారా స్ట్రోక్ ముప్పును ఎలా అరికట్టవచ్చో వివరించారు. బాలానగర్ సిఐ నర్సింహా రాజు మాట్లాడుతూ సిబ్బంది ఫిట్‌నెస్‌పై ఇటువంటి అవగాహన సదస్సులు ఎంతగానో తోడ్పడతాయని తెలిపారు. ఈ సదస్సులో ఎస్ఐలు సరితా రెడ్డి, హాజీ మియా, వినోద్ కుమార్, జిన్నోవా బయోఫార్మ ప్రతినిధులు నవీన్, ప్రశాంత్, ఆర్ఎన్‌సీ హాస్పిటల్ సిబ్బంది, పోలీస్ స్టేషన్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ట్రాఫిక్ మార్షల్స్ భద్రతకు పెద్దపీట




**అక్షర గళం, సైబరాబాద్:** ట్రాఫిక్ నియంత్రణలో కీలక పాత్ర పోషిస్తున్న ట్రాఫిక్ మార్షల్స్ భద్రతకు పెద్దపీట వేస్తూ సైబరాబాద్ పోలీసులు పోలీసులు కీలక నిర్ణయం తీసుకున్నారు. శనివారం సైబరాబాద్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ట్రాఫిక్ మార్షల్స్ కు ఇన్సూరెన్స్ కార్డులను సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం. రమేష్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబరాబాద్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ మార్షల్స్ అందరికీ రూ.1 లక్ష ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పిస్తున్నామని తెలిపారు. సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ (ఎస్‌సీఎస్‌సీ) ఆధ్వర్యంలో, స్కోర్ 10 సంస్థ ఆర్థిక సహకారంతో ఇన్సూరెన్స్/బీమా సౌకర్యం కల్పిస్తున్నామని స్పష్టం చేశారు. ట్రాఫిక్ నిబంధనల అమలులో ట్రాఫిక్ మార్షల్స్ పోలీసులతో సమానంగా బాధ్యతలు నిర్వహిస్తున్నారన్నారు. కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా వారికి చట్టబద్ధమైన అధికారాలు, అధికారిక గుర్తింపు కల్పించామన్నారు. ట్రాఫిక్ లో విధులు నిర్వర్తిస్తున్న మార్షల్స్కు ఏదైనా అనుకోని ప్రమాదం జరిగినప్పుడు ఆర్థిక భరోసా కల్పించాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. బీమాతో పాటు మార్షల్స్ కు ప్రాథమిక చట్టపరమైన అంశాలు, "నో హాంకింగ్" వంటి అంశాలపై శిక్షణ నిర్వహిస్తామన్నారు. స్కోర్ 10 చైర్మన్ నారాయణ స్వరూప్ మాట్లాడుతూ సైబరాబాద్ ట్రాఫిక్ మార్షల్స్ చేస్తున్న సేవలు ప్రశంసనీయమని, అత్యవసర సమయాల్లో ప్రాణాలు కాపాడిన సంఘటనలు ఉన్నాయని గుర్తుచేశారు. సామాజిక బాధ్యతతో ట్రాఫిక్ విధులు నిర్వర్తిస్తున్న ట్రాఫిక్ మార్షల్స్ రక్షణకు తమ సంస్థ స్కోర్ 10 తరుపున బీమా సౌకర్యం కల్పించడం సంతోషమన్నారు.మాదాపూర్ ట్రాఫిక్ డీసీపీ రంజన్ రతన్ కుమార్ మాట్లాడుతూ ట్రాఫిక్ నిర్వహణ, ప్రజా భద్రతను కాపాడడంలో ట్రాఫిక్ మార్షల్స్ పోలీస్ సిబ్బందితో సమానంగా అంకితభావంతో పనిచేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాదాపూర్ ట్రాఫిక్ డిసిపి రంజన్ రతన్ కుమార్, సీఏఆర్ హెడ్ క్వార్టర్స్ డీసీపీ సంజీవ్, ఏడీసీపీ హనుమంతరావు, ఎస్‌సీఎస్‌సీ సీఈఓ నవేద్ ఖాన్ ట్రాఫిక్ మార్షల్స్ పాల్గొన్నారు.

## విజయవంతంగా భవ్య ఆధ్యాత్మిక కార్యక్రమం

**అక్షర గళం, మేడ్చల్:** మేడ్చల్ సమీపంలోని బండ మైలారం గ్రామం వద్ద ఉన్న దక్షిణ బద్రీనాథ్ ఆలయంలో ఉత్తరాఖండ్ కళ్యాణకారి సంస్థ ఆధ్వర్యంలో భవ్య ఆధ్యాత్మిక కార్యక్రమం శనివారం విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పన్నెండు జ్యోతిర్లింగాలలో మొదటిదైన సోమనాథ్ జ్యోతిర్లింగం యొక్క పవిత్ర శకలం, మా యమునా చాడీని ప్రతిష్టించారు.మహారాజ్ జీ పవిత్ర సందర్శన సందర్భంగా, భక్తులు చార్ ధామ్ యొక్క గొప్పతనం , సోమనాథ్ శివలింగ శకలం యొక్క దైవిక ప్రాముఖ్యత గురించి ప్రవచనాలను విన్నారు. ఈ సోమనాథ్ శివలింగ శకలంలో శివుని దైవిక చైతన్యం, కరుణా శక్తి, అనుగ్రహం నిరంతరం నెలకొని ఉంటాయని విశ్వసిస్తారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సురేష్ సెమ్వాల్, అధ్యక్షుడు, ఉత్తరాఖండ్ చార్ ధామ్ తీర్థ పురోహిత్ మహాపంచాయత్ , ఫైవ్ గంగోత్రి టెంపుల్ కమిటీ,డా. బ్రజేష్ సట్టి, జనరల్ సెక్రటరీ, చార్ ధామ్ తీర్థ పురోహిత్ మహాపంచాయత్ మరియు ఫైవ్ గంగోత్రి టెంపుల్ కమిటీ,ఎం. శ్రీలత శోభనా రెడ్డి, డిప్యూటీ మేయర్, జిహెచ్ఎంసి, తెలంగాణ ఆలయ కమిటీ సభ్యులు విక్రమ్, రికేష్ పెట్వాల్, రాజేష్ బడోని, స్మితా బడోని, అనిరుధ్ బడోని, రుద్ర బడోని, అనిల్ సింగ్, అనిల్ బండారి, రోషన్ సింగ్, విజయ్ లసిహ్యాల్ తదితరులు పాల్గొన్నారు.




## కెసిఆర్ హయాంలోనే మున్సిపాలిటీలు అభివృద్ధి చెందాయి

**కల్వకుర్తి ముంచిపాలిటీ లో బి ఆర్ ఎస్ జెండా ఎగరాలి**

**తెలంగాణ రాష్ట్ర తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి**





**కల్వకుర్తి ఫిబ్రవరి 7 (అక్షర గళం):** గత పదేండ్ల బీఆర్ఎస్ పరిపాలనలో తెలంగాణ రాష్ట్రం లో ని మున్సిపాలిటీలలో వి ఆర్ ఎస్ ప్రభుత్వం లో పురోగతిని సాధించాయని ప్రజలకు అవసరంగా ఎన్నో మౌలిక వసతులు తో పాటు అనేక సమస్యలను పరిష్కరించామని తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా కల్వకుర్తి మున్సిపాలిటీలోని 5,8,16,20 వార్డులలో ఇంటింటికి ప్రచారం చేసి ఓటర్లను బిఆర్ఎస్ తీరును ఓటర్లను అడిగి తెలుసుకున్నారు బిఆర్ఎస్ పాలనలో అభివృద్ధి జరిగిందని ఓటర్లు గోలి శ్రీనివాస్ రెడ్డికి వివరించారు. ఈ సందర్భంగా గోలి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రెండు ఏండ్ల కాంగ్రెస్ పాలనలో మున్సిపాలిటీల పరిపాలన సంవత్సరానికి ఎన్నికలు నిర్వహిస్తున్నారని అభివృద్ధి కుంటిపడిందని కనీస సౌకర్యాలు లేవని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మభ్యపెట్టి మాయ మాటలతో ఓట్లు దండుకున్న మార్పు పేరుతో అధికారంలోకి వచ్చిన ఏం అభివృద్ధి చేశారని ప్రజలు ప్రశ్నిస్తున్నారని వాగ్దానాలను చూసి మోసపోవద్దని కల్వకుర్తి మున్సిపాలిటీలోని ప్రజల కష్టాలను తెలుసుకుని నాయకునికి కల్వకుర్తి అభివృద్ధికి పట్టం కట్టాలని ఎన్నికల్లో బి ఆర్ ఎస్ జెండా ఎగరాలని పిలుపునిచ్చారు ప్రచార కార్యక్రమంలో స్థానిక నాయకులు మహిళలు పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో మద్దతు తెలిపారు.

## మున్సిపాలిటీ అభివృద్ధి కోసం బిఆర్ఎస్ కౌన్సిలర్లను గెలిపించండి

**బిఆర్ఎస్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ ఆజాం అలీ**



**కల్వకుర్తి ఫిబ్రవరి 7 (అక్షర గళం):** కల్వకుర్తి మున్సిపాలిటీ అభివృద్ధిని ఆకాంక్షించి ప్రజలు 22 వార్డుల్లో బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని అభివృద్ధి సంక్షేమం కోసం పటం కట్టాలని బిఆర్ఎస్ రాష్ట్ర జనాల సెక్రటరీ మహమ్మద్ ఆజాం అలీ పిలుపునిచ్చారు శనివారం కల్వకుర్తి పట్టణంలోని ఇంటింటా 17,18 వార్డుల్లో విస్తృతంగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు గత కెసిఆర్ పదేండ్ల పాలనలో మున్సిపాలిటీలు అభివృద్ధి చెందాయని మౌలిక వసతులతో పాటు సిసి రోడ్ల నిర్మాణం వీధిలైట్లు ప్రజలకు కావాల్సిన సౌకర్యాలను ఏ కష్టం రాకుండా కంటికి రెప్పలాగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కాపాడాడని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందని ఆరోపించారు మున్సిపాలిటీలు అభివృద్ధి చెందలేదని అభివృద్ధిని ఆకాంక్షించి బిఆర్ఎస్ పట్టకట్టాలని 17వ వార్డు అభ్యర్థిగా ఆబెద్ ఖాన్ ను గెలిపించాలని ఓటర్లకు విన్నవించారు. 17వ వార్డు అభ్యర్థి ఆబెద్ ఖాన్ ఎల్లవేళలా అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరించానాని ఓట్లు వేసి అవకాశాన్ని ఇచ్చి ఆశీర్వదించాలన్నారు.





# అన్నం తినే చేతిని మరువద్దు

**కాంగ్రెస్ కౌన్సిల్ అభ్యర్థులను గెలిపించాలి**

**ఎన్నికల ప్రచారంలో ఎంపీ మల్లు రవి**

**ఆమనగల్లు, ఫిబ్రవరి 07 (అక్షర గళం):** 'అన్నం తినే చేతిని మరువద్దు. హస్తం గుర్తుకు ఓటేసి గెలిపించాలి. హస్తమే మీకు అండగా ఉంటుంది' అని నాగర్ కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి అన్నారు. శనివారం ఆయన ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, మున్సిపల్ ఎలక్షన్ ఇన్చార్జ్ విజయ రెడ్డి, టీపీసీసీ సభ్యులు సభ్యులు అయిల్ల శ్రీనివాస్ గౌడ్ లతో కలిసి 1వ వార్డు అభ్యర్థి విజయ రాగ్య నాయక్, 2వ వార్డు రాజేశ్వరి మహేష్, 10వ అనిత శ్రీనివాస్ రెడ్డి, 12వ వార్డు అప్పం శ్రీను లకు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ మల్లు రవి మాట్లాడుతూ.. కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే.. అన్ని విధాలా అభివృద్ధి చేసే బాధ్యత తీసుకుంటానని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి కల్వకుర్తి నియోజకవర్గానికి ఎన్ని నిధులు అడిగినా ఇస్తామన్నారని.. నల్లగొండను ఫ్యూచర్ సిటీ చేస్తానన్నారు. ప్రతిపక్ష అభ్యర్థులకు ఓట్లేస్తే ప్రయోజనం ఉండదని.. వారికి ఎమ్మెల్యే, మంత్రులు లేరి.. వారు ఎవరి వద్దకు వెళ్లి సమస్య పరిష్కరిస్తారో మీరే అర్థం చేసుకోవాలని చెప్పారు. కాంగ్రెస్ అధికారంలో ఉందని.. కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రజలందరికీ అందుతున్న సంక్షేమ పథకాలను చూసి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆదరించాలని పిలుపునిచ్చారు. గతంలో వరి వేస్తే ఉరి అంటూ రైతులను నట్టేట ముంచిన వారు నేడు ఏ ముఖం పెట్టుకుని ఓట్లు అడుగతున్నారని ప్రశ్నించారు. పంటలకు మద్దతు ధర అందించి రైతులను ఆదుకున్న ఘనత తమ ప్రభుత్వానిదేనని చెప్పారు. ముర్తుజపల్లి గ్రామనికి చెందిన పలువురు బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు ఎంపీ, ఎమ్మెల్యే సమక్షంలో పార్టీలో చేరారు. కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు సూదిని రాంరెడ్డి, డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహా, మార్కెట్ వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, మండల అధ్యక్షుడు తెల్గమల్ల జగన్, మాజీ జడ్పీటీసీ శ్రీపాతి శ్రీనివాస్ రెడ్డి, సాయి రెడ్డి, రవికాంత్ గౌడ్, షాబుద్దీన్, హన్మ నాయక్, చేగూరి వెంకటేష్, కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, నిట్ట నారాయణ, మాజీ వైస్ ఎంపీపీ అనంత రెడ్డి, శ్రీధర్ నాయక్, హీరా సింగ్, స్టాలిన్, పర్వతాలు, వెంకట్ రెడ్డి, కండె సాయి, కాలే శివ తదితరులు పాల్గొన్నారు.





# మున్సిపల్ ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాలి





## ఎన్నికల ఏర్పాట్లను పరిశీలించిన అదనపు కలెక్టర్ దేవ సహాయం

**కల్వకుర్తి ఫిబ్రవరి 7 (అక్షర గళం):** ఈనెల 11న కల్వకుర్తి పురపాలక సంఘం ఎన్నికలు నిర్వహణ కోసం చేస్తున్న ఏర్పాటులను స్ట్రాంగ్ రూమ్ కౌంటింగ్ సెంటర్ డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ సెంటర్లను శనివారం నాగర్కర్నూల్ అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) కమిషనర్ మహమ్మద్ షేక్ తో కలిసి పరిశీలించి తగు సూచనలు చేశారు కల్వకుర్తి పట్టణంలోని ఓటు హక్కు ఉండి వేరే ప్రాంతాలలో ఎన్నికల విధులకు హాజరయ్యే ఉద్యోగులు తమ ఓటు హక్కును 8న ఉదయం 9 నుండి సాయంత్రం ఐదు గంటల వరకు పురపాలక సంఘం కార్యాలయంలో ఉపయోగించుకోవచ్చు అని ఉద్యోగులకు సూచించారు. పోస్టల్ బ్యాలెట్ ఉపయోగించుకునే వారు ఎన్నికల ఉత్తరుల కాఫీ ఆధార్ కార్డ్ ఓటర్ కార్డ్ తీసుకొని రావాలని తెలిపారు ఎన్నికల సందర్భంగా ఓటర్ స్లిప్పులను బూత్ లెవెల్ అధికారులతో వార్డు అధికారులతో ఇంటింటికి పంపిణీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో కల్వకుర్తి ఎం పి డి ఓ వెంకట్ రాములు ఎమ్మార్వో ఇబ్రహీం మున్సిపల్ ఏఈ షబ్బీర్ అహ్మద్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.





## మళ్లీ ధరలు పెంచక తప్పదేమో




**హైదరాబాద్:** వస్తు, సేవల పన్ను (జీఎస్‌టీ) తగ్గింపు రూపేణ కార్ల కొనుగోలుదార్లకు ప్రయోజనం కలిగిందని.. అయితే డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ సుమారు 19% క్షీణించిన నేపథ్యంలో, కార్ల ధరలను పెంచక తప్పడం లేదని ఆడి ఇండియా బ్రాండ్ డైరెక్టర్ బల్బీర్ సింగ్ ధిల్లాన్ అన్నారు. దీని ప్రభావంతో రాబోయే కొన్ని నెలల్లో మరోసారి ధరల పెంపు నిర్ణయం తీసుకోవాల్సి రావచ్చని పేర్కొన్నారు. హైదరాబాద్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఆడి గ్లోబల్ ప్రోగ్రెసివ్ కాన్సెప్ట్ షోరూంను వీవీసీ మోటార్స్ ఛైర్మన్ వీవీ రాజేంద్రప్రసాద్, వీవీసీ ఆడి హైదరాబాద్ సెంట్రల్ డీలర్ ప్రిన్సిపల్ వికాస్ చౌదరితో కలిసి ప్రారంభించిన ధిల్లాన్ మాట్లాడారు. ఏడాది కాలంలో కార్ల ధరలను 45% పెంచినట్లు గుర్తు చేశారు. అయినా కూడా కరెన్సీ విలువ రూపేణ తయారీ వ్యయం పెరుగుతున్నందునే, మరోసారి పెంచక తప్పదన్నారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 30 షోరూములు, సర్వీస్ సెంటర్లతో కలిసి 67 టచ్ పాయింట్లు ఉన్నాయని తెలిపారు. కొత్త ప్రాంతాలకు విస్తరించేటప్పుడు ముందుగా వర్క్‌షాప్‌లు, ఆడి అప్రూవ్డ్ ప్లస్ కేంద్రాలను ఏర్పాటు చేసి, అక్కడ గిరాకీ పెరిగాక షోరూములు నెలకొల్పాలన్నది తమ వ్యూహమని వివరించారు. దేశంలో లగ్జరీ కార్లు ఏడాదికి 51,000 అమ్ముడవుతున్నాయని.. ఐటీ రంగంలోని ఒడిదుడుకులను, స్థిరాస్తి/రిటెయిల్ రంగాల వృద్ధి భర్తీ చేస్తోందని ఆయన విశ్లేషించారు. గత ఏడాదిలో మొత్తం 4510 ఆడి కార్లు విక్రయించినట్లు తెలిపారు. త్వరలోనే దేశీయ మార్కెట్లోకి ఒక కొత్త స్పోర్ట్స్ కారుతో పాటు, మరో విద్యుత్ మోడల్ విడుదల చేసే ప్రణాళికలు ఉన్నట్లు పేర్కొన్నారు.

## దిల్లీ విమానాశ్రయంలో ఎయిరిండియా కొత్త లాంజ్




దేశ రాజధాని దిల్లీలోని విమానాశ్రయంలో కొత్త లాంజ్‌ను టాటా గ్రూప్ సంస్థ ఎయిరిండియా ప్రారంభించింది. శాన్‌ఫ్రాన్సిస్కో, న్యూయార్క్, ఇతర నగరాల్లో కూడా సంస్థ కొత్త లాంజ్‌లను ప్రారంభిస్తోంది. దిల్లీలో 16,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో మహారాజా లాంజ్‌ను ఎయిరిండియా ఏర్పాటు చేసింది. బిజినెస్, ఫస్ట్ క్లాస్ తరగతులకు చెందిన దాదాపు 300 మంది అతిథులు ఒకే సమయంలో ఇక్కడ సేవలు పొందొచ్చు. ఈ ఏడాది కంపెనీకి చాలా కీలకమైనదని, పలుకొత్త మార్పులు చూడనున్నట్లు కంపెనీ సీఈఓ క్యాంబెల్ విల్సన్ తెలిపారు. ఈ ఏడాది చివరికల్లా సగానికి పైగా తమ వైడ్‌బాడీ విమానాలను కొత్త ప్రమాణాలకు నవీకరించడం పూర్తవుతుందన్నారు. మిగతా విమానాల అప్‌గ్రేడ్ ప్రక్రియ పూర్తి కావడానికి మరో 1824 నెలల సమయం పట్టొచ్చని వివరించారు.

'ప్రస్తుతం ఎయిరిండియాలో మార్పుల ప్రక్రియ, క్రికెట్ టెస్టు మ్యాచ్‌లో అయిదో రోజు ఉదయం మాదిరిగా ఉంద'ని క్యాంబెల్ పేర్కొన్నారు. మ్యాచ్ ఫలితం అయిదోరోజు సాయంత్రం తేలుతుంది.. అదేవిధంగా తమ సంస్థలో చేపట్టిన మార్పులు ఫలితాన్ని ఇవ్వబోతున్నట్లు ఆయన విశదీకరించారు. లాభదాయకత గురించి మాట్లాడుతూ, సంస్థ పనితీరుపై కొన్ని ఊహించని పరిణామాలు ప్రభావం చూపాయన్నారు.

## కిమ్స్ ఆదాయం రూ.1,003 కోట్లు

**హైదరాబాద్:** కృష్ణా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (కిమ్స్) ప్రస్తుత ఆర్థిక సంవత్సరం డిసెంబరు త్రైమాసికంలో తొలిసారిగా రూ.1,000 కోట్ల ఆదాయ మైలురాయిని అధిగమించింది. సమీక్షా త్రైమాసిక ఆదాయం రూ.1,003 కోట్లుగా నమోదైంది. 202425 ఇదే కాల ఆదాయం రూ.790 కోట్ల కంటే, ఇది 27% అధికం. ఇదే సమయంలో సంస్థ నికర లాభం మాత్రం రూ.93 కోట్ల నుంచి రూ.52 కోట్లకు పరిమితమైంది. కొత్తగా ప్రారంభించిన బెంగళూరు, థానే యూనిట్ల నిర్వహణ ఖర్చులు పెరగడమే ఇందుకు కారణమని సంస్థ వివరించింది. చికిత్స కోసం వచ్చే రోగుల సంఖ్య పెరిగిందని, ఒక్కో పడక ద్వారా వచ్చే సగటు ఆదాయం గత ఏడాదితో పోలిస్తే 20.5% వృద్ధితో రూ.46,341కి చేరుకుందని పేర్కొంది. ప్రస్తుతం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, కేరళ, మహారాష్ట్రల్లోని 25 ఆసుపత్రుల్లో సంస్థకు 7,100 పడకల సామర్థ్యం ఉంది. వివిధ దశల్లో ఉన్న కొత్త ఆసుపత్రుల ద్వారా, పడకల సామర్థ్యం 9,100కు చేరుతుందని కిమ్స్ సీఎండీ బి.భాస్కర రావు తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరాన్ని మరింత వృద్ధితో ముగిస్తామన్న విశ్వాసం ఉందన్నారు.

## ఐడీబీఐ బ్యాంక్‌లో ప్రభుత్వ వాటా విక్రయం మార్చిలోపే పూర్తి!




ఐడీబీఐ బ్యాంక్‌లో తన వాటా విక్రయ ప్రక్రియను ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోనే (202526) ప్రభుత్వం పూర్తి చేయనుంది. ఈ బ్యాంకులో ఎల్ఐసీ, ప్రభుత్వానికి కలిపి 90% వాటా ఉంది. ఇందులో నుంచి ఎల్ఐసీ 30.24%, ప్రభుత్వం 30.38% చొప్పున దాదాపు 61% వాటాను విక్రయించనున్నాయి. ఈ వాటా కొనుగోలు చేసేందుకు కోటక్ మహీంద్రా బ్యాంక్, ఎమిరేట్స్ ఎన్‌బీడీ, ఫెయిర్‌ఫ్యాక్స్ ఇండియా హోల్డింగ్స్ తమ తుది బిడ్‌లను ఈ వారంలోనే సమర్పించనున్నాయని సంబంధిత వర్గాల సమాచారం. బిడ్‌ల సమర్పణ తర్వాత లావాదేవీల సలహాదార్లు, అంతర్‌మంత్రిత్వ బృందం (ఐఎంజీ), బిడ్డర్‌ల తరపు ప్రతినిధుల సమక్షంలో ఈ బిడ్‌లు తెరుస్తారు. ఇందులో ఎంపిక చేశాక, ఆర్థిక శాఖ ఆమోదం కోసం పంపిస్తారు. ఐడీబీఐ బ్యాంక్‌లో వ్యూహాత్మక వాటా విక్రయం కోసం ఆసక్తి గల సంస్థల నుంచి ఆర్థిక బిడ్‌లు వచ్చాయని పెట్టుబడులు, ప్రభుత్వ ఆస్తుల నిర్వహణ విభాగం (దీపమ్) కార్యదర్శి అరుణిష్ చావ్లా తెలిపారు. ఈ ప్రక్రియ అంతా 202526లోనే పూర్తవుతుందని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ఐడీబీఐ బ్యాంక్‌లో 30.48% వాటా విక్రయం ద్వారా ప్రభుత్వానికి రూ.33,000 కోట్లు సమకూరే అవకాశం ఉంది.

# డిజిటల్ మోసానికి గురైతే.. రూ.25,000 వరకు పరిహారం

**బ్యాంకు ఖాతాదార్లకు ఆర్‌బీఐ ఊరట**
**ఎమ్ఎస్ఎమ్ఈలకు రూ.20 లక్షల వరకు హామీలేని రుణం**
**చిన్న ఎన్‌బీఎఫ్‌సీలకు రిజిస్ట్రేషన్ నుంచి మినహాయింపు**
**కీలక రేట్లు యథాతథం**
**భవిష్యత్తులో తగ్గొచ్చన్న సంకేతాలు**
**ఆర్‌బీఐ పరపతి విధాన సమీక్ష**




ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి ఆరోది, చివరిది అయిన ద్వైమాసిక పరపతి విధాన సమీక్షలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఆర్‌బీఐ) తన కీలక రేట్లను యథాతథంగా కొనసాగించింది. డిజిటల్ మోసాల బారిని పడిన వారికి పరిహారం; సూక్ష్మ చిన్న, మధ్య తరహా కంపెనీ (ఎంఎస్ఎంఈ)లకు హామీ లేని రుణ మొత్తం పెంపు వంటి కీలక ప్రకటనలు చేసింది. అంతర్జాతీయ అనిశ్చితులు పెరిగినా.. అమెరికా/ఐరోపాతో వాణిజ్య ఒప్పందం వల్ల ఆర్థిక వ్యవస్థకు సానుకూలతలు వస్తున్నాయని ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా పేర్కొన్నారు.

### రెపో రేటు 5.25% వద్దే

రెపో రేటు (బ్యాంకులకు ఆర్‌బీఐ ఇచ్చే రుణాలపై వసూలు చేసే వడ్డీ రేటు)ను 5.25% వద్దే కొనసాగించాలని ఆరుగురు సభ్యులున్న పరపతి విధాన కమిటీ (ఎమ్‌పీసీ) ఏకగ్రీవంగా నిర్ణయించింది. వాణిజ్య ఒప్పందాల వల్ల వృద్ధిపై ఆందోళనలు శాంతించడం ఇందుకు నేపథ్యం. 'తటస్థ' విధాన ధోరణిని కొనసాగించినందున, కీలక రేట్లు తక్కువ స్థాయిల్లోనే ఉంటాయన్న సంకేతాలిచ్చింది. 2025 ఫిబ్రవరి తర్వాత మొత్తం 1.25% మేర రేట్లను ఆర్‌బీఐ తగ్గించింది. డిసెంబరు సమీక్షలో 25 బేసిస్ పాయింట్లు కోతవేసిన సంగతి తెలిసిందే.

ద్రవ్యోల్బణ, వృద్ధి అంచనాల పెంపు: ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి ద్రవ్యోల్బణ అంచనా (2%)ను, 2.1 శాతానికి ఆర్‌బీఐ సవరించింది. ఆర్‌బీఐ లక్ష్యిత 4% కంటే ఇది బాగా తక్కువే. వచ్చే ఆర్థిక సంవత్సరం తొలి, రెండో త్రైమాసికాల్లో ద్రవ్యోల్బణం వరుసగా 4%, 4.2 శాతంగా ఉండొచ్చని పేర్కొంది. వచ్చే ఆర్థిక సంవత్సరం ప్రథమార్ధానికి వృద్ధి అంచనాను 6.75% నుంచి 6.95 శాతానికి సవరించింది. (202627 తొలి త్రైమాసికానికి 6.7%, రెండో త్రైమాసికానికి 6.8% ఉండొచ్చని పేర్కొంది) పూర్తి ఆర్థికానికి అంచనాను ఇవ్వలేదు. సవరించిన జీడీపీ ప్రాతిపదిక సిరీస్ విడుదల అనంతరం, ఏప్రిల్ సమావేశంలో 202627 అంచనాలు ఇవ్వనుంది.

### ఓటీపీ చెప్పి మోసపోయినా..

డిజిటల్ ఆర్థిక మోసాలు పెరుగుతున్న నేపథ్యంలో, బ్యాంకింగ్ వినియోగదార్లకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) గొప్ప ఉపశమనాన్ని ప్రకటించింది. ఒక మోసపూరిత లావాదేవీకి రూ.25,000 వరకు పరిహారాన్ని అందించనుంది. మోసగాళ్లకు వన్ టైం పాస్‌వర్డ్ (ఓటీపీ) ఇవ్వడం ద్వారా, డబ్బులు పోగొట్టుకున్న వారికీ ఈ పరిహారం అందుతుందని ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా పేర్కొన్నారు.

రూ.85,000 కోట్ల డిపాజిటర్ ఎడ్యుకేషన్ అండ్ అవేర్‌నెస్(డీఈఏ) ఫండ్ నుంచి బ్యాంకు ఖాతాదార్లకు ఈ పరిహారం ఇవ్వనున్నారు.

జీవితంలో ఒకసారే: 'మోసపోయిన వ్యక్తి డబ్బులు పోగొట్టుకున్న పక్షంలో, ఎటువంటి ప్రశ్నలూ అడక్కుండా రూ.25,000 చెల్లిస్తాం. అయితే ఆ లావాదేవీ దురుద్దేశంతో కూడుకున్నది కాకుండా ఉండాలి' అని మల్హోత్రా అన్నారు.

ఒక వేళ మోసం రూ.25,000లోపే జరిగితే అందులో 15% మొత్తం బాధితులే భరించాల్సి ఉంటుంది. అంటే ఎక్కువమొత్తం మోసపోయిన వారికే, గరిష్ఠంగా రూ.25,000 అందుతుంది.

ఒక వినియోగదారుకు జీవితకాలంలో ఒకసారి మాత్రమే ఈ పరిహారం అందుతుంది. ఎటువంటి దురుద్దేశంలేదని నిరూపించుకోవాల్సి ఉంటుంది. త్వరలోనే దీనిపై ప్రజల చర్చ కోసం 'ముసాయిదా మార్గదర్శకాలను' ఆర్‌బీఐ విడుదల చేయనుంది. మోసాలను అరికట్టడానికి అదనపు భద్రతా టూల్స్‌తో ఆర్‌బీఐ ముందుకొస్తుందనీ మల్హోత్రా ప్రకటించారు. సీనియర్ సిటిజన్లకు అదనపు అథెంటికేషన్‌ను తీసుకురావడం ద్వారా భద్రతను పెంచనున్నట్లు తెలిపారు.

### మిస్‌సెల్లింగ్‌పై కొరడా

ఆర్థిక ఉత్పత్తులను కానీ, సేవలను కానీ అనైతిక పద్ధతుల్లో/సలహాలతో అంటగట్టడం (మిస్‌సెల్లింగ్) వల్ల వినియోగదార్లతో పాటు సంస్థలూ ఇబ్బంది పడుతున్నాయని మల్హోత్రా పేర్కొన్నారు. బ్యాంకు కౌంటర్ల వద్ద విక్రయిస్తున్న థర్డ్ పార్టీ ఉత్పత్తులు, సేవలు.. ఆయా వినియోగదార్ల అవసరాలకు అనుగుణంగా ఉన్నాయో లేదో చూడాల్సిన బాధ్యత ఉందన్నారు. వ్యక్తిగత క్లయింట్ల రిస్క్ ఆధారంగా అవి ఉండాలన్నారు. ఆర్థిక ఉత్పత్తులు, సేవల వ్యాపార ప్రకటనలు, మార్కెటింగ్, విక్రయాలపై నియంత్రిత సంస్థ(ఆర్ఈలు)లకు విస్తృత స్థాయిలో నిబంధనలు జారీ చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. వీటిపైనా ముసాయిదా మార్గదర్శకాలు వస్తాయన్నారు.

### ఎమ్ఎస్ఎమ్ఈలకు రెట్టింపు రుణం

ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు.. ఎమ్ఎస్ఎమ్ఈలకు హామీ లేకుండా ఇచ్చే రుణ మొత్తాన్ని ప్రస్తుత రూ.10 లక్షల నుంచి రెట్టింపు చేసి రూ.20 లక్షలకు చేర్చుతున్నట్లు మల్హోత్రా ప్రకటించారు.

ఎవరికి వర్తిస్తాయంటే: ఎమ్ఎస్ఈ రుణస్వీకర్తలకు 2026 ఏప్రిల్ 1, ఆ తర్వాత మంజూరయ్యే, రెన్యూవల్ అయ్యే అన్ని రుణాలకు ఈ నిబంధనలు వర్తిస్తాయి. ఆర్థిక సేవలను అందరికీ అందించడంలో కీలకంగా ఉన్న బిజినెస్ కరెస్పాండెట్ల (బీసీ) కార్యకలాపాలను విస్తృత స్థాయిలో పరిశీలించే నిమిత్తం ఆర్‌బీఐ, ఆర్థిక సేవల విభాగం, ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్, ద నేషనల్ బ్యాంక్ ఫర్ అగ్రికల్చర్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ (నాబార్డ్)లోని అధికారులతో ఒక కమిటీని ఏర్పాటు చేసినట్లు మల్హోత్రా తెలిపారు. వారి సామర్థ్యాన్ని మరింత పెంచేలా ఈ కమిటీ సిఫారసులు ఇచ్చిందనీ, వీటి ఆధారంగా సవరణ మార్గదర్శకాలను చర్చల నిమిత్తం త్వరలో విడుదల చేస్తామన్నారు.

రూ.1,000 కోట్ల కంటే తక్కువ ఆస్తులు ఉండి, ఎటువంటి పబ్లిక్ నిధులూ పొందని చిన్నపాటి బ్యాంకింగేతర ఆర్థిక సంస్థ(ఎన్‌బీఎఫ్‌సీ)లకు తప్పనిసరి రిజిస్ట్రేషన్ నుంచి మినహాయింపు లభిస్తుందని ఆర్‌బీఐ తెలిపింది. ప్రజల నిధులు ఉపయోగించని, కస్టమర్ ఇంటర్‌ఫేస్ లేని ఎన్‌బీఎఫ్‌సీలకు నియంత్రణల పరంగా సడలింపులివ్వడం కోసం 'స్కేల్ బేస్డ్ రెగ్యులేటరీ ఫ్రేమ్‌వర్క్' తీసుకొచ్చినట్లు వివరించింది. వీటికి తక్కువ వ్యవస్థాగత నష్టభయం ఉన్నందునే, రిజిస్ట్రేషన్ నుంచి మినహాయింపునిస్తామని తెలిపింది. త్వరలోనే ముసాయిదా మార్గదర్శకాలు ఆవిష్కరిస్తామంది.

1,000 కంటే ఎక్కువ శాఖలు తెరవడానికి కొన్ని ఎన్‌బీఎఫ్‌సీలు, ముందస్తు అనుమతులు తీసుకోవాల్సి ఉంటుంది. ఈ నిబంధననూ పక్కన పెట్టనున్నారు.

రీట్స్‌కు బ్యాంకుల రుణాలు?

రియల్ ఎస్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ట్రస్ట్స్ (రీట్స్)కు రుణాలిచ్చేందుకు బ్యాంకులను అనుమతించాలని ఆర్‌బీఐ ప్రతిపాదించింది. తద్వారా స్థిరాస్తి రంగానికి నగదు సరఫరాను బలోపేతం చేస్తారు. ఈ క్రమంలో కొన్ని భద్రతా చర్యలను తీసుకుంటారు. స్థిరాస్తుల నేరుగా కొనకుండా, వాటి ద్వారా వచ్చే ఆదాయంలో వాటాలు పొందేలా మదుపర్లకు వీలుకల్పించేవే రీట్స్. రీట్స్ తరహాలోనే ఇన్విట్స్ (ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ ట్రస్ట్స్)కున్న ప్రస్తుత మార్గదర్శకాలను సమన్వయపరచనున్నట్లు ఆర్‌బీఐ తెలిపింది.

### 'పసిడి రుణాలపై ఆందోళన లేదు'

పసిడి ధరలు తీవ్ర హెచ్చుతగ్గులకు లోనవుతున్నా.. పసిడి తనఖా రుణాలపై ఎటువంటి ఆందోళనా లేదని, తాము చాలా సౌకర్యవంతంగా ఉన్నట్లు ఆర్‌బీఐ తెలిపింది. కొన్ని రుణ పోర్ట్‌ఫోలియోలను సమీక్షించాక ఈ నిర్ణయానికి వచ్చినట్లు తెలిపింది. తనఖా పెట్టే పసిడి విలువలో ఇస్తున్న రుణ విలువ( లోన్ టు వేల్యూ/ఎల్‌టీవీ), పరిశ్రమ నిబంధనల కంటే చాలా తక్కువగా ఉండటమే ఇందుకు కారణమంది.

డిసెంబరుతో పోలిస్తే ఇపుడే మెరుగు: 'డిసెంబరు నాటి ఆర్థిక పరిస్థితులతో పోలిస్తే ఇపుడే మెరుగ్గా ఉన్నాం. ద్రవ్యోల్బణం అలానే ఉన్నా, వృద్ధి విషయంలో ముందడుగు వేశామ'ని సంజయ్ మల్హోత్రా పేర్కొన్నారు. 'దీర్ఘకాలం పాటు తక్కువ స్థాయిల్లోనే కీలక రేట్లు కొనసాగుతాయి. ప్రస్తుతం కంటే తగ్గే అవకాశమూ ఉంది. అయితే నిర్ణయం పరపతి విధాన కమిటీ (ఎమ్‌పీసీ) చేతుల్లోనే ఉంటుంది. ఇటీవలి వాణిజ్య ఒప్పందాల వల్ల, దేశ జీడీపీకి 20 బేసిస్ పాయింట్ల ప్రయోజనం జత చేరుతుందని అంచనా.'

యూపీఐ ప్లాట్‌ఫాం అన్ని వర్గాలకు ప్రయోజనకరంగా ఉండేలా, మౌలిక వసతులను మరింత మెరుగుపరచాల్సిన అవసరం ఉందని తెలిపింది. ప్రస్తుతం ఈ సదుపాయం అందరు వినియోగదార్లకు ఉచితంగా ఉండగా, లావాదేవీ పూర్తి చేస్తున్నందుకు బ్యాంకులకు కేంద్రం పరిహారం ఇస్తోంది. వీటిపైనా మర్చంట్ డిస్కౌంట్ రేట్ (ఎమ్‌డీఆర్) విధించడానికి అనుమతినివ్వాలన్న డిమాండ్ బ్యాంకుల నుంచి వస్తోంది.

మిషన్ సాక్ష్యం(సహకారీ బ్యాంక్ క్షమతా నిర్మాణ్) పేరిట పట్టణ సహకార బ్యాంకుల సామర్థ్య పెంపుపై దృష్టి సారిస్తారు.

వాలంటరీ రిటెన్షన్ రూట్ (వీఆర్ఆర్) కింద చేసే పెట్టుబడులకు ఉన్న రూ.2.5 లక్షల కోట్ల పరిమితిని తొలగించాలని ఆర్‌బీఐ ప్రతిపాదించింది.

202627 ప్రభుత్వ స్థూల రుణ లక్ష్యం (రూ.17.2 లక్షల కోట్లు)పై భయాలు అవసరం లేదని, నికర రుణాలు రూ.20,000 కోట్లు మేరే పెరిగాయని మల్హోత్రా అన్నారు.

## ఆడీ మరో షోరూం

**హైదరాబాద్ : జర్మనీకి చెందిన లగ్జరీ కార్ల తయారీ సంస్థ ఆడీ ఇండియా..హైదరాబాద్‌లో రెండో షోరూంను ప్రారంభించింది. ఈ సందర్భంగా కంపెనీ బ్రాండ్ డైరెక్టర్ బల్బీర్ సింగ్ ధిల్లాన్ మాట్లాడుతూ..రాష్ట్రంలో లగ్జరీ కార్లకు పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని మరో షోరూంను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు, ఇది మరో మైలురాయిగా నిలువనున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో లగ్జరీ కార్ల మార్కెట్ 8-10 శాతం వరకు వృద్ధిని నమోదు చేసుకుంటున్నట్లు తెలిపారు.**




## 50 లక్షలు మించిన ఫాస్టాగ్ వార్షిక పాస్‌లు




**దిల్లీ:** ఫాస్టాగ్ వార్షిక పాస్‌ల సంఖ్య 50 లక్షలను మించింది. ఈ సదుపాయాన్ని ప్రారంభించిన 6 నెలల్లోనే, ఈ పాస్‌లపై 26.55 కోట్ల లావాదేవీలు నమోదయ్యాయని రోడ్డు రవాణా, హైవేస్ మంత్రిత్వ శాఖ తెలిపింది. రోజూ టోల్‌గేట్‌ల మీదుగా రాకపోకలు సాగించే వ్యక్తిగత వాహనాల యజమానులకు భారం తగ్గించేలా, 2025 ఆగస్టు 15న ఫాస్టాగ్ వార్షిక పాస్‌ను ప్రభుత్వం తీసుకొచ్చింది. ఒక్కసారి రూ.3,000 చెల్లిస్తే.. ఏడాది వ్యవధిలో 200 సార్లు జాతీయ రహదారుల్లోని టోల్‌ప్లాజాల ద్వారా ప్రయాణించేందుకు వీలవుతుంది. ఫాస్టాగ్ వార్షిక పాస్ లావాదేవీల్లో చండీగఢ్ అగ్రస్థానంలో ఉంది. మొత్తం లావాదేవీల్లో ఈ రాష్ట్ర వాటా 14%. ఆ తర్వాతి స్థానాల్లో తమిళనాడు (12.3%), దిల్లీ (11.5%) ఉన్నాయి. దిల్లీ ఎన్‌సీఆర్‌లోని బిజ్వాసన్ ఫీ ప్లాజ్ వద్ద అత్యధిక లావాదేవీలు నమోదయ్యాయి.

# ఐటీసీ, బ్యాంకు షేర్లు నడిపించాయ్

ఐటీసీ, బ్యాంకుల షేర్లు రాణించడంతో, శుక్రవారం దేశీయ సూచీలు లాభాల్లో ముగిశాయి. అంచనాలకు అనుగుణంగానే రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) వడ్డీ రేట్లను యథాతథంగా ఉంచడం మార్కెట్లపై ప్రభావం చూపింది. డాలర్‌తో పోలిస్తే రూపాయి 36 పైసలు తగ్గి 90.70 వద్ద ముగిసింది. బ్యారెల్ ముడిచమురు 1.20% లాభంతో 68.34 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

బీఎస్ఈలోని నమోదిత కంపెనీల మార్కెట్ విలువ రూ.61,000 కోట్లు పెరిగి రూ.467.31 లక్షల కోట్ల (5.17 లక్షల కోట్ల డాలర్ల)కు చేరింది.

సెన్సెక్స్ ఉదయం 64 పాయింట్ల (క్రితం ముగింపు 83,313.93) లాభంతో 83,249.32 పాయింట్ల వద్ద ప్రారంభమైంది. ఆరంభ ట్రేడింగ్‌లో 82,925.35 వద్ద కనిష్ఠాన్ని తాకిన సూచీ, ఆఖర్లో కొనుగోళ్లతో బలంగా పుంజుకుంది. ఒకదశలో 83,612.12 దగ్గర గరిష్ఠాన్ని నమోదుచేసినా, చివరకు 266.47 పాయింట్ల లాభంతో 83,580.40 వద్ద ముగిసింది. నిఫ్టీ 50.90 పాయింట్లు పెరిగి 25,693.70 దగ్గర స్థిరపడింది.



సెన్సెక్స్ 30 షేర్లలో 17 మెరిశాయి. ఐటీసీ 5.09%, కోటక్ బ్యాంక్ 3.35%, హెచ్‌యూఎల్ 2.96%, భారతీ ఎయిర్‌టెల్ 2.32%, బజాజ్ ఫైనాన్స్ 1.76%, పవర్‌గ్రిడ్ 1.26%, బజాజ్ ఫిన్‌సర్వ్ 1.17%, టైటన్ 1.07% లాభపడ్డాయి. టీసీఎస్ 1.69%, అదానీ పోర్ట్స్ 1.32%, ఏషియన్ పెయింట్స్ 1.21%, ఎటర్నల్ 1.20%, హెచ్‌సీఎల్ టెక్ 0.95% నష్టపోయాయి.

ఐటీ షేర్లలో కొనసాగిన నష్టాలు: కృత్రిమ మేధ కొత్త టూల్స్ వల్ల సాఫ్ట్‌వేర్ సంస్థలకు ఇబ్బంది అనే ఆందోళనల నేపథ్యంలో, ఐటీ షేర్లలో నష్టాలు కొనసాగాయి. బీఎస్ఈలో హెగ్జావేర్ టెక్నాలజీస్ 4.14%, ఎల్‌టీఐ మైండ్‌ట్రీ 2.26%, పర్సిస్టెంట్ 2.24%, టీసీఎస్ 1.69%, టెక్ మహీంద్రా 1.69%, విప్రో 1.14%, ఇన్ఫోసిస్ 0.85% చొప్పున నీరసపడ్డాయి. డిసెంబరు త్రైమాసిక లాభం 17% పెరగడంతో ఎల్ఐసీ షేరు 7.26% పరుగులు తీసి రూ.901.50 వద్ద ముగిసింది. కంపెనీ మార్కెట్ విలువ రూ.38,614.11 కోట్లు పెరిగి రూ.5.70 లక్షల కోట్లకు చేరింది. మెరుగైన త్రైమాసిక ఫలితాలతో, ఎంఆర్ఎఫ్ షేరు 8.57% దూసుకెళ్లి రూ.1,46,495.05 వద్ద ముగిసింది. సికెల్ సెల్ వ్యాధి చికిత్సలో వాడే ఔషధం డెసిడుస్టాట్‌కు అమెరికా ఔషధ నియంత్రణ సంస్థ నుంచి ఆర్ఫన్ డ్రగ్ హోదా లభించిందని జైడస్ లైఫ్‌సైన్సెస్ తెలిపింది. మన విదేశీ మారకపు (ఫారెక్స్) నిల్వలు జనవరి 30తో ముగిసిన వారానికి 14.361 బి.డాలర్లు (దాదాపు రూ.1.29 లక్షల కోట్లు) పెరిగి తాజా జీవనకాల గరిష్ఠమైన 723.774 బిలియన్ డాలర్ల (దాదాపు రూ.65.13 లక్షల కోట్ల)కు చేరాయని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) తెలిపింది. అంతక్రితం వారం ఫారెక్స్ నిల్వలు 8.053 బి.డాలర్లు అధికమై 709.413 బి.డాలర్లుగా నమోదయ్యాయి. సమీక్షిస్తున్న వారంలో విదేశీ కరెన్సీ ఆస్తులు 493 మిలియన్ డాలర్లు తగ్గి 562.392 బి.డాలర్లకు చేరాయి. పసిడి నిల్వల విలువ 14.595 బి.డాలర్లు పెరిగి 137.683 బి.డాలర్లకు చేరింది.

# పాక్ జట్టుపై దారుణంగా ట్రోలింగ్




ప్రపంచంలోని 14వ ర్యాంక్ జట్టు నెదర్లాండ్స్ మాజీ ఛాంపియన్ పాకిస్తాన్‌ను దాదాపు ఓడించినంత పని చేసింది. 2026 T20 ప్రపంచ కప్ మ్యాచ్‌లో పాకిస్తాన్ చివరి ఓవర్లలో అతికష్టమ్మీద నెగ్గింది. ఫహీమ్ అష్రఫ్ 19వ ఓవర్లో 24 పరుగులు సాధించడంతో పాక్ పరువు నిలిచింది. పాకిస్తాన్ జట్టు పొట్టి ప్రపంచ కప్ తొలి మ్యాచులో ర్యాంకింగ్‌లో చాలా కింద ఉన్న నెదర్లాండ్స్‌తో అతికష్టం మీద నెగ్గడంపై సోషల్ మీడియాలో ట్రోలింగ్ జరుగుతోంది. బాబర్ ఆజం ఫ్లాప్ షో, పాక్ కెప్టెన్ సల్మాన్ ఆగా కూడా రాణించలేదు. ఫహీమ్ అష్రఫ్ చివర్లో రాణించకపోతే అంతర్జాతీయ వేదిక మీద ఎక్స్‌ట్రాలు చేసిన పాక్ పరువు పోయేదే. అష్రఫ్ చివరి ఓవర్లలో 11 బంతుల్లో 29 పరుగులు చేయడంతో నెదర్లాండ్స్ మీద పాక్ విజయం సాధించింది. ఒక సోషల్ మీడియా యూజర్ ఇలా పోస్ట్ చేశాడు. పాకిస్తాన్ క్రికెట్ జట్టు ఎందుకు టీమ్ ఇండియాతో ఆడదో ఇప్పుడు అర్థమైంది. నెదర్లాండ్స్‌తో ఇలా ఉంటే, భారత్‌తో ఆడితే ఏమవుతుందో అని... పాకిస్తాన్ జట్టును చిన్న జట్టు దాదాపు బట్టలూడదీసినంత పని చేసిందన్నాడు. పాక్ తాజా ప్రదర్శన ఈ T20 ప్రపంచ కప్ నెగ్గడం పాకిస్తాన్ కు అంత తేలిక కాదని స్పష్టం చేసింది. మహ్మద్ కైఫ్ కామెంటరీ సమయంలో పాకిస్తాన్‌ను ట్రోల్ చేశారని ఒక భారత అభిమాని పేర్కొన్నాడు.హోరాహోరీగా జరిగిన మ్యాచ్‌లో పాకిస్తాన్ జట్టు నెదర్లాండ్స్‌ను 3 వికెట్ల తేడాతో ఓడించింది. ఫహీమ్ అష్రఫ్ రాణించి తృటిలో ఓటమిని తప్పించాడు. లేకుంటే పాకిస్తాన్ T20 ప్రపంచ కప్‌లో భారీ ఓటమిని చవిచూసేది. కొలంబోలో జరిగిన మ్యాచ్‌లో, ముందుగా బ్యాటింగ్‌కు దిగిన నెదర్లాండ్స్ 147 పరుగులకే ఆలౌట్ అయింది. పాక్ ఛేజింగ్ అంత తేలిక కాలేదు. చివరి ఓవర్‌లో 3 వికెట్లు తేడాతో మ్యాచ్‌ను గెలుచుకుంది. నెదర్లాండ్స్ కెప్టెన్ స్కాట్ ఎడ్వర్డ్స్, బాస్ డి లీడే 37 పరుగులు, 30 పరుగులు చేశారు. మైఖేల్ లెవిట్ 24, కాలిన్ అకెర్మాన్ 20 పరుగులు చేశారు. పాకిస్తాన్‌కు 148 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించారు. స్వల్ప టార్గెట్ ఛేదించడంలో పాకిస్తాన్ ఓపెనర్ సాహిబ్‌జాదా ఫర్హాన్ 47 పరుగులు చేశాడు. సామ్ అయూబ్ 13 పరుగులు, కెప్టెన్ సల్మాన్ అఘా 12, బాబర్ అజామ్ 15 పరుగులకే ఔటయ్యారు. ఒక ??దశలో పాకిస్తాన్ 2 వికెట్లకు 98 పరుగులు చేసి 58 బంతుల్లో 50 పరుగులు చేస్తే విజయం సాధిస్తుంది. కానీ ఆ తర్వాత, వికెట్ల పతనం ప్రారంభమైంది, ముఖ్యంగా పాల్ వాన్ మీకెరెన్ పాకిస్తాన్ బ్యాటర్లను దెబ్బతీశాడు. పాక్ 100 పరుగులు చేసేలోపే జట్టులో సగం మంది పెవిలియన్‌కు చేరారు. స్కోరు 114 పరుగులకు చేరుకునేలోగా ఆల్ రౌండర్లు, మహ్మద్ నవాజ్, షాదాబ్ ఖాన్ తమ వికెట్లను కోల్పోయారు. 114 పరుగులకే పాకిస్తాన్ 7 వికెట్లు కోల్పోయి ఓటమి అంచుకు చేరింది. ఫహీం అష్రఫ్ చివర్లో 11 బంతుల్లో 29 పరుగులతో రాణించడంతో పాకిస్తాన్ పెద్ద ఓటమిని తప్పించుకుంది.

# యువ భారత్ పై భారీ నజరానా




2026 అండర్ 19 వరల్డ్?కప్ ఛాంపియన్?గా నిలిచిన యువ భారత్?కు బీసీసీఐ భారీ నజరానా ప్రకటించింది. టోర్నీ విజేత టీమఇండియాకు రూ.7.5 కోట్ల భారీ ప్రైజ్?మనీ ఇవ్వనున్నట్లు ప్రకటన చేసింది. ఈ మేరకు బీసీసీఐ సెక్రటరీ దేవజిత్ సైకియా వెల్లడించారు. ఈ టోర్నీలో యువ భారత్ అద్భుతంగా ఆడిందని, ఒక్క ఓటమి లేకుండా ఛాంపియన్?గా నిలవడం గొప్ప విషయమని సైకియా అభినందించారు. 'ఈరోజు ఛాంపియన్?గా నిలిచిన అండర్ 19 జట్టును చూసి బీసీసీఐ మాత్రమే కాదు, యావత్ దేశం గర్వంగా ఉంది. మన కుర్రాళ్లు ఫైనల్?లో ఇంగ్లాండ్?ను మట్టికరిపించడం, టోర్నీ ఆసాంతం ఓటమే లేకుండా టైటిల్ నెగ్గడం నిజంగా మనందరికీ గర్వకారణం. ఈ సందర్భంగా యువ జట్టుకు ప్రోత్సాహకంగా బీసీసీఐ నుంచి రూ.7.5 కోట్ల భారీ ప్రైజ్?మనీ అందించాలని నిర్ణయించాం' అని సైకియా మీడియాతో వెల్లడించారు. అంతకుముందు అండర్ 19 నెగ్గిన టీమఇండియాపై భారత ప్రధాని నరేంద్ర మోదీ ప్రశంసలు కురిపించారు. 'క్రికెట్?తో భారత ప్రతిభ ప్రకాశిస్తోంది. వరల్డ్?కప్ నెగ్గిన అండర్ 19 జట్టు పట్ల గర్వంగా ఉంది. మన యువ జట్టు టోర్నమెంట్ ఆసాంతం అద్భుతంగా ఆడి, అసాధారణ నైపుణ్యాన్ని ప్రదర్శించింది. ఈ విజయం చాలా మంది యువ క్రీడాకారులకు స్ఫూర్తినిస్తుంది' అని మోదీ ట్వీట్ చేశారు. కాగా, జింబాబ్వే హజారే క్లబ్? వేదికగా శుక్రవారం ఇంగ్లాండ్?తో జరిగిన హై వోల్టేజ్ ఫైనల్?లో భారత్ 100 పరుగులు భారీ తేడాతో ఘన విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన టీమఇండియా 9 వికెట్ల నష్టానికి 411 పరుగులు భారీ స్కోర్ చేసింది. వైభవ్ సూర్యవంశీ (175 పరుగులు, 80 బంతుల్లో: 15ఇ4, 15ఇ6) భారీ శతకంతో అదరగొట్టాడు. కెప్టెన్ ఆయుష్ మాత్రే (51 బంతుల్లో 53 పరుగులు) హాఫ్ సెంచరీతో రాణించగా, అభిజ్ఞాన్ కుందు (40 పరుగులు, 31 బంతుల్లో) చేశాడు. ఇంగ్లాండ్ బౌలర్లలో జేమ్స్ మింటో 3, మోర్గాన్ 2, అలెక్స్ గ్రీన్ 2, మానీ ఒక వికెట్ తీశారు. అనంతరం ఛేదనలో ఇంగ్లాండ్ 40.2 ఓవర్లో 311 పరుగులకే ఆలౌటైంది. ఇంగ్లాండ్ బ్యాటర్ కాలేబ్ ఫాల్క్‌నర్ (115 పరుగులు) సెంచరీ వృథా అయ్యింది. భారత బౌలర్లలో దీపేశ్? దేవేంద్రన్, కనిష్క్ చౌహాన్ కీలక వికెట్లు తీసి ఇంగ్లాండ్ పతనాన్ని శాసించారు. ఆరఎస్ అంబరీష్?, కెప్టెన్ ఆయుష్ మాత్రే కూడా కీలక సమయాల్లో వికెట్లు పడగొట్టారు.అండర్ 19 ప్రపంచ కప్?లో ఛాంపియన్? నిలవడం భారత్?కు ఇది ఆరోసారి. ఈ టోర్నీని అత్యధిక సార్లు నెగ్గిన జట్టుగానూ భారత్ టాప్?లో ఉంది. 2000 సంవత్సరంలో టీమఇండియా తొలిసారి అండర్ 19 విజేతగా నిలిచింది. ఆ తర్వాత విరాట్ కోహ్లి నాయకత్వంలో 2008, ఉన్ముక్త్ చంద్ కెప్టెన్సీలో 2012, పృథ్వీ షా సారథ్యంలో 2018లో టైటిల్ నెగ్గింది. ఆ తర్వాత 2022లో యశ్ ధుల్ కెప్టెన్సీలో బరిలో దిగిన భారత్ విజేతగా నిలిచింది. ఇప్పుడు ఆయుశ్ కూడా ఈ ఎలైట్? లిస్ట్?లో చేరిపోయాడు.

## స్కాట్లాండ్ పై వెస్టిండీస్ విజయం




కోల్‌కతాలో జరిగిన టీ20 ప్రపంచకప్ తొలి మ్యాచ్‌లో స్కాట్లాండ్?పై 35 పరుగుల తేడాతో వెస్టిండీస్? విజయం సాధించింది. 183 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన స్కాట్లాండ్ ఆటలో తడబడి 147 (18.5 ఓవర్లు) పరుగులకే ఆలౌటైంది. ఈడెన్ గార్డెన్స్ వేదికగా జరిగిన టీ20 ప్రపంచకప్ పోరులో వెస్టిండీస్ ఆల్‌రౌండ్ ప్రదర్శనతో అదరగొట్టింది. తొలుత బ్యాటింగ్‌లో షిమ్రాన్ హెట్మెయర్ మెరుపు ఇన్నింగ్స్ ఆడగా, అనంతరం బౌలింగ్‌లో రోమారియో షెపర్డ్ హ్యాట్రిక్‌తో స్కాట్లాండ్‌ను కుప్పకూల్చాడు. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్‌కు దిగిన వెస్టిండీస్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 182 పరుగులు చేసింది. షిమ్రాన్ హెట్మెయర్ కేవలం 36 బంతుల్లో 64 పరుగులతో (6 సిక్సర్లు, 2 ఫోర్లు) విరుచుకుపడగా, బ్రాండన్ కింగ్ (35), షెర్ఫేన్ రూథర్‌ఫర్డ్ (26) కీలక పరుగులు జోడించారు. ముఖ్యంగా హెట్మెయర్ కేవలం 22 బంతుల్లోనే అర్ధశతకం బాది, టీ20 వరల్డ్ కప్‌లో వెస్టిండీస్ తరపున అత్యంత వేగవంతమైన హాఫ్ సెంచరీ రికార్డును నెలకొల్పాడు. 183 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన స్కాట్లాండ్ జట్టులో కెప్టెన్ రిచీ బెరింగ్టన్ (42), టామ్ బ్రూస్ (35) పోరాడినప్పటికీ, మిగతా వారు విఫలమయ్యారు. 17వ ఓవర్లో రోమారియో షెపర్డ్ వరుసగా మాథ్యూ క్రాస్, మైఖేల్ లీస్క్, ఆలివర్ డేవిడ్సన్‌లను ఔట్? చేసి హ్యాట్రిక్ సాధించాడు. అదే ఓవర్లో మరో వికెట్ కూడా తీసి మొత్తం 5 వికెట్లతో (5/20) స్కాట్లాండ్ నడ్డి విరిచాడు. దీనితో స్కాట్లాండ్ 18.5 ఓవర్లలో 147 పరుగులకే ఆలౌట్ అయింది. వెస్టిండీస్ తరపున 100 టీ20 వికెట్లు తీసిన మొదటి బౌలర్‌గా చరిత్ర సృష్టించాడు. అద్భుతమైన బ్యాటింగ్‌తో ఆకట్టుకున్న షిమ్రాన్ హెట్మెయర్‌కు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ' అవార్డు లభించింది.

# జెమిమా రోడ్రిగ్స్‌కు బీసీసీఐ బంపర్ ప్రమోషన్




భారత మహిళా క్రికెటర్లకు బీసీసీఐ బంపర్ ఆఫర్ ప్రకటించింది. 2026 సీజన్‌కు సంబంధించి కొత్త సెంట్రల్ కాంట్రాక్ట్ జాబితాను సిద్ధం చేసింది. ఈసారి కాంట్రాక్ట్ పొందే ఆటగాళ్ల సంఖ్యను 16 నుంచి 21కి పెంచుతూ బోర్డు కీలక నిర్ణయం తీసుకుంది. ముఖ్యంగా యువ సంచలనం జెమిమా రోడ్రిగ్స్ దశ తిరిగింది. ఆమె ప్రదర్శనకు మెచ్చిన బీసీసీఐ, జెమిమాను ఏగ్రేడ్‌లోకి ప్రమోట్ చేస్తూ జీతాన్ని భారీగా పెంచింది. భారత బ్యాటింగ్ వెన్నెముక జెమిమా రోడ్రిగ్స్‌కు బీసీసీఐ ఈసారి పెద్ద పీట వేసింది. గతంలో గ్రేడ్‌బీ లో ఉన్న ఆమెను, ఇప్పుడు గ్రేడ్‌ఏ కి ప్రమోట్ చేసింది. దీంతో కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్, స్మృతి మంధాన, దీప్తి శర్మలతో పాటు జెమిమా కూడా ఏడాదికి రూ.50 లక్షల పారితోషికాన్ని అందుకోనుంది. వరుస విజయాలతో దూసుకుపోతున్న జెమిమాకు ఇది తగిన గుర్తింపు అని క్రికెట్ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. మరోవైపు గ్రేడ్‌బీ లో షెఫాలీ వర్మ, రిచా ఘోష్‌లతో పాటు స్నేహ్ రాణా ప్రమోషన్ పొంది చోటు సంపాదించుకున్నారు. వీరికి ఏడాదికి రూ.30 లక్షలు లభిస్తాయి. ఈ ఏడాది కాంట్రాక్ట్ జాబితాలో అత్యంత ఆసక్తికరమైన విషయం ఏంటంటే.. ఏడుగురు కొత్త ఆటగాళ్లకు తొలిసారి సెంట్రల్ కాంట్రాక్ట్ దక్కింది. ప్రతికా రావల్, క్రాంతి గౌడ్, శ్రీ చరణి, కాశీ గౌతమ్ వంటి యువ ఆటగాళ్లు గ్రేడ్‌సీ లోకి ఎంట్రీ ఇచ్చారు. ఈ గ్రేడ్‌లో ఉన్న 13 మంది ప్లేయర్లకు ఏడాదికి రూ.10 లక్షల చొప్పున బోర్డు చెల్లిస్తుంది. అయితే సీనియర్ ప్లేయర్ పూజా వస్త్రాకర్, యువ సంచలనం శ్రేయాంక పాటిల్ మాత్రం తమ కాంట్రాక్టులను కోల్పోవడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. గాయాల కారణంగా దూరమైన హర్లీన్ డియోల్ మళ్ళీ జాబితాలోకి రావడం విశేషం. కాంట్రాక్ట్ మనీతో పాటు మ్యాచ్ ఫీజులను కూడా బీసీసీఐ పటిష్టంగా అమలు చేస్తోంది. మహిళా క్రికెటర్లకు పురుషులతో సమానంగా మ్యాచ్ ఫీజులు ఇస్తున్న సంగతి తెలిసిందే. టెస్ట్ మ్యాచ్ ఆడితే రూ.15 లక్షలు, వన్డేకు రూ.6 లక్షలు, టీ20 మ్యాచ్‌లకు రూ.3 లక్షల చొప్పున ఒక్కో మ్యాచ్‌కు లభిస్తాయి. ఐపీఎల్ వల్ల ఇప్పటికే ఆర్థికంగా బలోపేతమైన మహిళా క్రికెటర్లకు, ఈ కొత్త కాంట్రాక్టులు మరింత ఊతాన్ని ఇస్తాయని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు.

# పోరాడి ఓడిన నెదర్లాండ్స్..




**ఉత్కంఠ పోరులో పాక్ విజయం !**

టీ20 వరల్డ్ కప్‌లో భాగంగా కొలంబోలో నెదర్లాండ్స్‌తో జరిగిన గ్రూప్ స్టేజీ మ్యాచ్‌లో పాకిస్థాన్ విజయం సాధించింది. నెదర్లాండ్స్ నిర్దేశించిన 148 పరుగుల లక్ష్యాన్ని 7 వికెట్లు కోల్పోయి మరో మూడు బంతులు మిగిలి ఉండగానే ఛేదించేసింది. చివరి రెండో ఓవర్లో 29 పరుగుల చేయాల్సి ఉండగా.. ఫహీమ్ అష్రఫ్ (23; 3 సిక్సులు, 2 ఫోర్లు) అద్భుతంగా బ్యాటింగ్ చేసి జట్టును గెలిపించాడు. దాదాపు మ్యాచ్ చేజారిపోయిందని అనుకున్న సమయంలో ఫహీమ్ జట్టును కాపాడాడు. ఓపెనర్లు ఫర్హాన్ (47; 2 సిక్సులు, 4 ఫోర్లు), సెయిమ్ ఆయూబ్ (24; 4 ఫోర్లు, 1 సిక్స్) మినహా మిగతా బ్యాటర్లంతా విఫలమయ్యారు. అలీ అఘా (12), బాబర్ ఆజమ్ (15), ఉస్మాన్ ఖాన్ (0), షదాబ్ ఖాన్ (8), మహమ్మద్ నవాజ్ (6).. ఇలా బ్యాటింగ్ లైనప్ అంతా పెవీలియన్ కు క్యూ కట్టారు. కానీ చివర్లో ఫహీమ్ చెలరేగడంతో పాక్ లక్ష్యాన్ని ఫినిష్ చేసింది. ఇక నెదర్లాండ్స్ బౌలర్లలో ఆర్యన్ దత్, మీకరిన్ చెరో రెండు వికెట్లు పడగొట్టగా.. వాన్ డెన్ మర్వే, వాన్ బీక్, కెలీ క్లెయిన్ చెరో వికెట్ పడగొట్టారు. మొదట బ్యాటింగ్ చేసిన నెదర్లాండ్స్ జట్టు 147 పరుగులకే కుప్పకూల్చారు. పవర్ ప్లే ముగిసేసరికి డచ్ జట్టు 50/2 స్కోరుతో ఇన్నింగ్స్ ధాటిగానే ఆరంభించింది. కెప్టెన్ స్కాట్ ఎడ్వర్డ్స్ (37), బాస్ డి లీడ్ (30) బాధ్యతగా ఆడి నాలుగో వికెట్‌కు 40 పరుగులు జోడించారు. 12.1 ఓవర్లలో ఆ జట్టు 100 పరుగుల మైలురాయిని దాటింది. అయితే ఆ తర్వాత పాక్ బౌలర్లు పట్టు బిగించారు. సల్మాన్ మిర్జా 24 పరుగులు ఇచ్చి 3 వికెట్లు తీసి నెదర్లాండ్స్ పతనాన్ని శాసించాడు. సైమ్ అయూబ్, మహమ్మద్ నవాజ్, అబ్రార్ అహ్మద్ తలో రెండు వికెట్లు పడగొట్టారు. ముఖ్యంగా చివరి ఓవర్లలో డచ్ బ్యాటర్లు వరుసగా పెవిలియన్ బాట పట్టారు. 105/3 స్థితి నుంచి ఆ జట్టు ఒక్కసారిగా తడబడి 129/7 స్కోరుకు పడిపోయింది. చివరకు 19.5 ఓవర్లలో 147 పరుగులకు నెదర్లాండ్స్ ఆలౌట్ అయ్యింది.

# ప్రపంచకప్ గెలవాలంటే ముందు భారత్‌ను ఓడించాలి

## వెస్టిండీస్ కోచ్ డారెన్ సామీ అభిప్రాయం



ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026లో విజేతగా నిలవాలంటే ముందు ఆతిథ్య భారత్‌ను ఓడించాలని వెస్టిండీస్ కోచ్ డారెన్ సామీ అభిప్రాయపడ్డాడు. భీకర ఫామ్‌లో ఉన్న టీమిండియాను ఓడించకుండా ఏ జట్టు ప్రపంచకప్ గెలవలేదని అభిప్రాయపడ్డాడు. ప్రస్తుతం అతను చేసిన ఈ వ్యాఖ్యలు తీవ్ర చర్చనీయాంశమయ్యాయి. మెగా టోర్నీలో భారత బలాన్ని తెలియజేస్తున్నాయి. ఒకప్పుడు క్రికెట్ లో రారాజుగా వెలుగొందిన వెస్టిండీస్ ప్రస్తుతం గడ్డు కాలం ఎదుర్కొంటుంది. తమకు అచ్చొచ్చిన పొట్టి ఫార్మాట్‌లో ప్రపంచకప్ గెలిచి పూర్వ వైభవం అందుకోవాలనే కసితో ఉంది. గతంలో భారత్ వేదికగా జరిగిన టీ20 ప్రపంచకప్ 2016లో వెస్టిండీస్ విజేతగా నిలిచింది. ఆ విజయాన్ని పునరావృతం చేయాలనే లక్ష్యంతో భారత్‌లో అడుగు పెట్టింది. స్కాట్లాండ్‌తో జరిగే తొలి మ్యాచ్‌తో వెస్టిండీస్ తమ క్యాంపైన్‌ను ప్రారంభించనుంది. ఈ మ్యాచ్ నేపథ్యంలో మీడియాతో మాట్లాడిన డారెన్ సామీ.. భారత జట్టుపై ప్రశంసల జల్లు కురిపించాడు.ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 గెలవాలనుకునే ఏ జట్టు అయినా ముందుగా భారత్‌ను ఓడించాలి. భారత్‌ను ఓడించకుండా ఏ జట్టు కూడా టైటిల్ గెలవలేదు. అది నాకౌట్ రౌండ్ కావచ్చు. సెమీఫైనల్ లేదా ఫైనల్ కావచ్చు. సొంత గడ్డపై భారత్‌ను ఓడించడం అంత సులువు కాదు. వారు ఫియర్‌లెస్ క్రికెట్ ఆడుతున్నారు. రాక్షసంగా కనిపిస్తున్న భారత జట్టును ఎదుర్కోవడం ప్రతీ జట్టుకు కష్టమవుతుంది.సరిగ్గా పదేళ్ల క్రితం 2016 టీ20 ప్రపంచకప్‌లో ముంబై వేదికగా జరిగిన సెమీఫైనల్‌కు ముందు నేను మీడియా సమావేశంలో ఇదే చెప్పాను. ఆ సమయంలో మేం గెలుస్తామంటే ఎవరూ నమ్మలేదు. కానీ ఆ రోజు మేం 193 పరుగుల లక్ష్యాన్ని ఛేదించి భారత్‌ను ఓడించాం. ఆ తర్వాత ఫైనల్లో విజయం సాధించాం. ఇప్పుడు కూడా భారత్‌ను ఓడిస్తేనే టైటిల్ దక్కుతుంది.ఇటీవల సౌతాఫ్రికాతో పరాజయం ఎదురైనప్పటికీ మా జట్టుపై పూర్తి నమ్మకం ఉంది. మా ఆటగాళ్లు అంతా ఉత్సాహంగా ఉన్నారు. ఈ టైటిల్‌ను గెలవగలమని మేం నమ్ముతున్నాం. నమ్మకం లేకపోతే మేం ఇక్కడికి వచ్చేవాళ్లమే కాదు. వెస్టిండీస్ క్రికెట్‌కు గొప్ప చరిత్ర ఉంది. 70ల ఆధిపత్యం నుంచి 2012, 2016 విజయాల వరకు గొప్ప అనుభూతులు ఉన్నాయి. ఈ జట్టు కూడా తమకంటూ ఒక చరిత్ర సృష్టిస్తుంది. ఆ నమ్మకం నాకుంది.'అని డారెన్ సామీ చెప్పుకొచ్చాడు.

# భారత్‌తో మ్యాచ్‌కు పీసీబీ గ్రీన్ సిగ్నల్ ?




టీ20 వరల్డ్ కప్ 2026లో అసలైన మజా ఇచ్చే భారత్‌పాకిస్తాన్ మ్యాచ్‌పై నీలినీడలు తొలగిపోయే సూచనలు కనిపిస్తున్నాయి. ఇన్నాళ్లూ భారత్‌తో ఆడేది లేదు అంటూ భీష్మించుకు కూర్చున్న పాకిస్తాన్ క్రికెట్ బోర్డు ఎట్టకేలకు మెత్తబడింది. ఫిబ్రవరి 15న కొలంబో వేదికగా జరగాల్సిన ఈ హైవోల్టేజ్ మ్యాచ్‌పై తమ పంతాన్ని వీడి, యూటర్న్ తీసుకునే దిశగా అడుగులు వేస్తోంది. శ్రీలంక క్రికెట్ బోర్డు విజ్ఞప్తి మేరకు, భారత్‌తో తలపడే అంశంపై తమ ప్రభుత్వంతో మాట్లాడతామని పీసీబీ ప్రకటించింది.పాకిస్తాన్ జట్టు ప్రస్తుతం తన గ్రూప్ మ్యాచ్‌లను కొలంబో, పల్లెకెలె వేదికగా ఆడుతోంది. అయితే భారత దేశంతో క్రికెట్ ఆడేందుకు పాక్ ప్రభుత్వం మొదట నిరాకరించింది. దీనివల్ల ఫిబ్రవరి 15న జరగాల్సిన అతిపెద్ద మ్యాచ్ క్యాన్సల్ అయ్యే పరిస్థితి ఏర్పడింది. ఈ క్రమంలో శ్రీలంక క్రికెట్ బోర్డు అధ్యక్షుడు శమ్మి సిల్వా నేరుగా పీసీబీ చీఫ్ మోహ్సిన్ నఖ్వీకి ఈమెయిల్ పంపారు. భారత్‌పాక్ మ్యాచ్ జరగకపోతే శ్రీలంక క్రికెట్‌కు భారీ ఆర్థిక నష్టం వాటిల్లుతుందని, టికెట్ల ఆదాయం దెబ్బతింటుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. శ్రీలంకకు ప్రస్తుతం ఆర్థికంగా పాక్ మద్దతు అవసరమని బతిమిలాడటంతో పాక్ బోర్డు దిగివచ్చింది.భారత్‌పాకిస్తాన్ మ్యాచ్ అంటేనే ఐసీసీకి, బ్రాడ్‌కాస్టర్లకు కాసుల వర్షం. ఈ మ్యాచ్ రద్దయితే కోట్లాది రూపాయల రెవెన్యూ నష్టం జరుగుతుంది. శ్రీలంక క్రికెట్ బోర్డు చేసిన విజ్ఞప్తిని కాదనలేక, పీసీబీ చీఫ్ ఈ విషయాన్ని తమ ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. పాకిస్తాన్ ప్రభుత్వం ఇప్పటికే తమ జట్టును టోర్నీ కోసం శ్రీలంక పంపినప్పటికీ, కేవలం భారత్‌తో ఆడేందుకు మాత్రమే అభ్యంతరం వ్యక్తం చేసింది. ఇప్పుడు శ్రీలంక బోర్డు విన్నపంతో పాక్ ప్రభుత్వం తన నిర్ణయాన్ని మార్చుకునే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని సమాచారం. మరోవైపు, టీ20 వరల్డ్ కప్‌లో పాకిస్తాన్ తన ప్రస్థానాన్ని ఘనంగా ప్రారంభించింది. శనివారం జరిగిన ఉత్కంఠభరిత పోరులో నెదర్లాండ్స్‌ను 3 వికెట్ల తేడాతో ఓడించి బోణీ కొట్టింది. 148 పరుగుల లక్ష్యాన్ని ఛేదించడంలో పాక్ బ్యాటర్లు తడబడినా, చివరికి విజయాన్ని అందుకున్నారు. ఇప్పుడు భారత్‌తో మ్యాచ్‌కు కూడా పీసీబీ మొగ్గు చూపితే, ఫిబ్రవరి 15న కొలంబో స్టేడియం అభిమానుల కేరింతలతో హోరెత్తడం ఖాయం.

## తప్పిదంతోనే గెలిచే మ్యాచ్‌లో ఓడాం

### నెదర్లాండ్స్ కెప్టెన్ స్కాట్ ఎడ్వర్డ్స్

చిన్న చిన్న తప్పిదాలే తమ ఓటమిని శాసించాయని నెదర్లండ్స్ కెప్టెన్ స్కాట్ ఎడ్వర్డ్స్ అన్నాడు. బ్యాటింగ్‌లో అదనపు పరుగులు చేసినా.. బౌలింగ్‌లో తప్పిదాలు చేయకపోయినా ఫలితం మరోలా ఉండేదని అభిప్రాయపడ్డాడు. ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026లో భాగంగా కొలంబో వేదికగా శనివారం జరిగిన ఆరంభ మ్యాచ్‌లో పాకిస్థాన్ 3 వికెట్ల తేడాతో నెదర్లాండ్స్‌ను ఓడించింది. 148 పరుగుల లక్ష్యఛేదనలో ఓ దశలో 114 పరుగులకే 7 వికెట్లు కోల్పోయిన పాకిస్థాన్ ఓటమి దిశగా సాగింది. కానీ ఫహీమ్ అష్రఫ్(11 బంతుల్లో 2 ఫోర్లు, 3 సిక్స్‌లతో 29 నాటౌట్)అద్భుతమైన బ్యాటింగ్‌తో పాకిస్థాన్‌ను గట్టెక్కించాడు. 19వ ఓవర్ ముందు వరకు విజయం దిశగా సాగిన నెదర్లండ్స్ చివరకు ఓటమికి తల వంచింది. వాన్ బీక్ వేసిన ఈ ఓవర్‌లో ఫహీమ్ ఇచ్చిన సునాయస క్యాచ్‌ను లాంగాఫ్‌లో నెదర్లాండ్ ఫీల్డర్ వదిలేసాడు. ఈ అవకాశంతో చెలరేగిన ఫహీమ్ రెండు మూడు సిక్స్‌లు, ఓ బౌండరీ సాయంతో 24 పరుగులు పిండుకొని పాకిస్థాన్ విజయలాంఛనాన్ని పూర్తి చేశాడు. ఈ మ్యాచ్ అనంతరం తమ పరాజయంపై స్పందించిన నెదర్లండ్స్ కెప్టెన్ స్కాట్ ఎడ్వర్డ్స్ అనవసర తప్పిదాలతోనే గెలిచే మ్యాచ్‌లో ఓటమిపాలయ్యామని తెలిపాడు. 'మేం అత్యుత్తమ ప్రదర్శన చేయలేకపోయాం. ఈ మ్యాచ్‌లో ఓడినా.. గెలుపు కోసం పోరాడిన మా ఆటగాళ్లను అభినందించాలి. కొన్ని చిన్న చిన్న తప్పులు మమ్మల్ని దెబ్బతీశాయి. 160 పరుగులు చేసి ఉంటే మాకు మంచి అవకాశం ఉండేదని భావించాం. మేం ఇంకాస్త మెరుగ్గా బౌలింగ్ చేయాల్సి ఉండేది. మా బౌలర్ల అద్భుత ప్రదర్శనలు మమ్మల్ని మ్యాచ్‌లో నిలబెట్టాయి. ఇది మంచి వికెట్, పాకిస్థాన్ ఒక దశలో బంతికి ఒక పరుగు చేసే స్థితికి చేరుకుంది. కానీ అప్పుడు మేము ఒక మెయిడెన్ ఓవర్ వేయడంతో మా వాళ్ళు మళ్ళీ ఊపు అందుకున్నారు.'అని స్కాట్ ఎడ్వర్డ్స్ చెప్పుకొచ్చాడు.

## పాకిస్థాన్ మెరుపు ఫీల్డింగ్

ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026లో పాకిస్థాన్ శుభారంభం చేసింది. పసికూన నెదర్లాండ్స్‌తో శనివారం జరిగిన మ్యాచ్‌లో అతి కష్టం మీద పాకిస్థాన్ 3 వికెట్ల తేడాతో విజయం సాధించింది. అయితే ఈ మ్యాచ్‌లో పాకిస్థాన్ మెరుపు ఫీల్డింగ్ అందర్నీ ఆశ్చర్యపరిచింది. పాకిస్థాన్ ఫీల్డింగ్ అనగానే.. ఒకే క్యాచ్ కోసం ఇద్దరు ఫీల్డర్లు పరుగెత్తి వదిలేయడం, క్యాచ్ పట్టుకొని ఒకర్ని ఒకరు ఢీకొట్టుకోవడం, బంతిని బౌండరీ లైన్‌లోకి తన్నడం వంటివి గుర్తొస్తాయి. తరాలు మారినా.. ఆటగాళ్లు మారినా పాకిస్థాన్ జట్టు ఫీల్డింగ్ మాత్రం మారలేదనే అప్రతిష్ట ఆ జట్టుకు ఉంది. అలాంటిది నెదర్లాండ్స్‌తో మ్యాచ్‌లో పాకిస్థాన్ స్టన్నింగ్ ఫీల్డింగ్‌తో ఆకట్టుకుంది.నెదర్లండ్స్ ఇన్నింగ్స్ సందర్భంగా మహమ్మద్ నవాజ్ వేసిన నాలుగో ఓవర్‌లో.. డచ్ ఓపెనర్ మైఖేల్ లెవిట్ లాఫ్టెడ్ డ్రైవ్ షాట్ ఆడాడు. అతని షాట్ ధాటికి బంతి లాంగాఫ్ దిశగా దూసుకెళ్లింది. ఆ దిశలో ఫీల్డింగ్ చేస్తున్న బాబర్ ఆజామ్ పరుగెత్తి అద్భుతంగా గాల్లోకి ఎగిరి బంతిని అందుకున్నాడు. సమన్వయం కోల్పోయిన అతను వెంటనే బంతిని బౌండరీ లోపలికి విసిరేయగా.. మిడాన్ నుంచి అతన్ని అనుసరిస్తూ వచ్చిన షాహిన్ అఫ్రిది క్యాచ్ అందుకున్నాడు. దాంతో మైఖేల్ లెవిట్ నిరాశగా పెవిలియన్ చేరాడు. చెత్త ఫీల్డింగ్‌తో సునాయస క్యాచ్‌లు వదిలేసి నవ్వుల పాలయ్యే పాకిస్థాన్ జట్టుకు ఈ క్యాచ్ వన్నె తెచ్చిపెట్టింది.అయితే బాబర్ ఆజమ్ పట్టిన ఈ క్యాచ్ రూల్స్ ప్రకారం సరైనదేనా? అనే చర్చ జోరుగా సాగుతోంది.కొన్ని నెలల క్రితం ఆసియా కప్ రైజింగ్ స్టార్స్ టోర్నీలో భారత ఫీల్డర్లు నెహాల్ వధేరా, నమన్ ధీర్ ఈ తరహా క్యాచ్‌తోనే పాకిస్థాన్ షహీన్స్ బ్యాటర్ మాజ్ సదాఖత్‌ను ఔట్ చేశారు. అయితే థర్డ్ అంపైర్ ఎంసీసీ రూల్‌ను సాకుగా చూపుతూ నాటౌట్ ఇచ్చాడు. ఈ నిర్ణయం అప్పట్లో తీవ్ర వివాదాస్పదమైంది. ఆ తర్వాత అది అంపైర్ తప్పిదమని నిపుణులు తేల్చారు.

# 'సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని'




శివాజీ ` లయ ప్రధానపాత్రలో నటించిన చిత్రం 'సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని' సుధీర్ శ్రీరామ్ దర్శకత్వం వహించిన ఈ సినిమా ఫిబ్రవరి 12 నుంచి ఈటీవీ విన్ వేదికగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో తాజాగా ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌ను నిర్వహించారు. అనిల్ రావిపూడి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నా సినిమాలో హీరోలే నాకు దేవుళ్లు. వాళ్లను అలానే చూస్తాను. ఈ సినిమాలో లయ కొత్తగా కనిపించనున్నారు. శివాజీ సినిమాను ఎంత ప్రేమిస్తారో అందరికీ తెలిసిందే. 'సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని' అందరినీ నవ్విస్తుంది. ఈ ఈవెంట్‌కు పిలవడం కోసం శివాజీ ఫోన్ చేసినప్పుడు ఒక మాట చెప్పాడు. 'ఈసారి జాగ్రత్తగా మట్లాడతాను' అని చెప్పారు. కచ్చితంగా వస్తానన్నాను' అని అనిల్ రావిపూడి అన్నారు. ఈ సినిమా నవ్విస్తుందా.. భయపెడుతుందా? అనగా.. నవ్విస్తూ.. భయపెడుతుంది. చివరి వరకూ ఉత్కంఠ ఉంటుందని శివాజీ అన్నాడు. 50ఏళ్ల పూర్తవుతున్న సందర్భంగా నిర్మాతగా మారే అవకాశాలు ఏమైనా ఉన్నాయా? అంటే.. అనిల్ రావిపూడి హీరోగా చేస్తే.. నేను నిర్మాతను అవుతా. ఎందుకంటే అనిల్ మల్టీటాలెంటెడ్ అని కితాబునిచ్చారు. నా కెరీర్ పూర్తయిందని అనుకున్నాను. ఆ సమయంలో ఓటీటీ వచ్చింది. అలా మరోసారి నా కెరీర్ ఊపందుకుంది. నా 30 ఏళ్ల కెరీర్‌లో నేను నటించిన అన్ని సినిమాలు హిట్ అయ్యాయి. 99 శాతం విజయం సాధించాయని శివాజీ అన్నాడు. నేను ఈ పాత్ర గురించి చెప్పినప్పుడు ఇలా ఉంటుందని అనుకోలేదు. తన కుటుంబం కోసం ఏమైనా చేసే పాత్ర ఇది. అందుకే అలా అనిపిస్తుంది. సెకండ్ ఇన్నింగ్స్ మొదలుపెట్టాక వినరు అనుకున్న పాత్రలు రావడం లేదనే బాధ ఏమైనా ఉందా? సక్సెస్ ఉంటే ప్రతి మనిషికి కచ్చితంగా ఎనర్జీ వస్తుంది. ఆడియన్స్‌కు మన నటన నచ్చుతుంది అని అర్థం అవుతుంది.

# జీ5 వేదికగా ఓటిటిలోకి మన శంకరవరప్రసాద్ గారు

మెగాస్టార్ చిరంజీవి అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తున్న ఆ క్షణం రానే వచ్చేసింది. ఈ ఏడాది సంక్రాంతి కానుకగా విడుదలై బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల సునామి . 'మన శంకర వరప్రసాద్ గారు' చిత్రం ఇప్పుడు డిజిటల్ తెరపై సందడి చేసేందుకు సిద్ధమైంది. ప్రముఖ ఓటీటీ సంస్థ జీ5 ఈ చిత్ర డిజిటల్ హక్కులను సొంతం చేసుకోగా.. ఈ సినిమాను ఫిబ్రవరి 11నుంచి తెలుగుతో పాటు తమిళం, మలయాళం, హిందీ, కన్నడ భాషల్లో స్ట్రీమింగ్ కాబోతున్నట్లు ప్రకటించింది. దర్శకుడు అనిల్ రావిపూడి మార్కు కామెడీ మరియు ఫ్యామిలీ ఎమోషన్స్‌తో రూపొందిన ఈ చిత్రం, థియేటర్లలో ఏకంగా రూ.375 కోట్లకు పైగా వసూళ్లు సాధించి ఇండస్ట్రీ హిట్లలో ఒకటిగా నిలిచింది. మెగాస్టార్ చిరంజీవి సరసన నయనతార కథానాయికగా నటించగా, విక్టరీ వెంకటేష్ తన స్పెషల్ అప్పీరెన్స్‌తో ప్రేక్షకులను ఫిదా చేశారు. ముఖ్యంగా ఓటీటీలో స్ట్రీమింగ్ అయ్యే వెర్షన్‌లో థియేటర్లో కట్ చేసిన కొన్ని చిరంజీవి, వీ టీవీ గణేష్ కాంబినేషన్ కామెడీ సీన్లను కూడా జత చేయబోతుండటం విశేషం.




# హైదరాబాద్‌లో దోమల బాధ



హైదరాబాద్ నగరంలో దోమల బెడద ఏ స్థాయిలో ఉందో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. సామాన్యుల నుంచి సెలబ్రిటీల వరకు అందరూ ఈ సమస్యతో ఇబ్బంది పడుతున్నారు. అయితే ఈ విషయంపై ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకపోవడంతో ఇదే విషయాన్ని సెటైరికల్‌గా తెలియజేశాడు రాజమౌళి తనయుడు ఎసఎస్ కార్తీకేయ. ప్రస్తుతం కార్తీకేయ ఒక సినిమా షూటింగ్ పనుల్లో బిజీగా ఉన్నారు. అర్ధరాత్రి జరుగుతున్న ఈ షూటింగ్‌లో దోమలు విపరీతంగా ఉండటంతో యూనిట్ సభ్యులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ సమస్యను వ్యంగ్యంగా చూపిస్తూ కార్తీకేయ ఒక వీడియోను చిత్రీకరించారు. షూటింగ్ లైట్ల వెలుతురులో దోమలు గుంపులు గుంపులుగా తిరుగుతున్నచిత్రాలను ఆయన కెమెరాలో బంధించారు. 'హైదరాబాద్ దోమలు మామూలుగా లేవు.. షూటింగ్ చేయడం కూడా కష్టమైపోతోంది' అనే అర్థం వచ్చేలా ఆయన చేసిన ఈ వీడియో చూసి నెటిజన్లు రకరకాలుగా స్పందిస్తున్నారు. రాజమౌళి గారి సినిమాలో గ్రాఫిక్స్ లాగా ఈ దోమలు ఏంటి ఇంత భయంకరంగా ఉన్నాయి?' అంటూ కొందరు కామెంట్స్ చేస్తుంటే.. మరికొందరు హైదరాబాద్ మున్సిపల్ అధికారులను, ప్రభుత్వాని ట్యాగ్ చేస్తున్నారు. కార్తీకేయ పోస్ట్ చేసిన ఈ వీడియో గంటల వ్యవధిలోనే వైరల్‌గా మారింది.



# సిద్ధూ జొన్నలగడ్డ కొత్త చిత్రం

టాలీవుడ్ స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ కొత్త సినిమాను ప్రారంభించాడు. శనివారం ఫిబ్రవరి7 ఆయన పుట్టినరోజు సందర్భంగా అభిమానులకు అదిరిపోయే అప్‌డేట్ అందింది. ప్రస్తుతం సరైన హిట్లు లేక సతమవుతున్న సిద్ధు తన తదుపరి చిత్రాన్ని దర్శకుడు స్వరూప్ ఆరఎస్‌జే (ఏజెంట్ సాయి శ్రీనివాస ఆత్రేయ ఫేమ్) తో చేయనున్నట్లు అధికారికంగా ప్రకటించారు. ఈ క్రేజీ కాంబినేషన్‌లో రాబోతున్న చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థలు సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ మరియు ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ప్రస్తుతం 'ప్రొడక్షన్ నెం. 40'గా పిలుస్తున్న ఈ సినిమాకు సంబంధించి త్వరలోనే మరిన్ని వివరాలను వెల్లడించనుంది. సిద్ధు తనదైన శైలిలో మరోసారి వెండితెరపై మ్యాజిక్ చేయడానికి సిద్ధమవుతున్నారని ఈసారి బాక్సాఫీస్ వద్ద బ్లాస్ట్ ఖాయమని చిత్ర యూనిట్ ధీమా వ్యక్తం చేస్తూ సిద్ధుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపింది. సితార బ్యానర్‌లో సిద్ధుకి ఇది హ్యాట్రిక్ సినిమా కావడం విశేషం.



# పవన్ అభిమానులకు డబుల్ ధమాకా

వచ్చేనెలలో ఉస్తాద్ విడుదలతో పాటు కొత్త మూవీకి రెడీ పవన్ కళ్యాణ్ అభిమానులకు వచ్చే నెల నిజంగానే డబుల్ ట్రీట్ కానుంది. ఒకవైపు ఆయన హీరోగా నటించిన 'ఉస్తాద్ భగత్ సింగ' చిత్రం విడుదలకు సిద్ధమవుతుండగా, మరోవైపు కొత్త సినిమాకు కూడా శ్రీకారం చుట్టబోతున్నారు. ప్రస్తుతం పవన్ కళ్యాణ్ సరికొత్త స్టైలిష్ లుక్‌లో కనిపిస్తుండటం అభిమానుల్లో మరింత ఆసక్తి పెంచుతోంది. పవన్ కళ్యాణ్ నటించిన 'ఉస్తాద్ భగత్ సింగ' సినిమా మార్చి 26న ప్రేక్షకుల ముందుకు రానుంది. అదే నెలలో ఆయన కొత్త ప్రాజెక్ట్ కూడా ప్రారంభం కానుంది. ఉగాది సందర్భంగా మార్చి 19న పవన్ కళ్యాణ్ `సురేందర్ రెడ్డి కాంబినేషన్‌లో తెరకెక్కనున్న చిత్రానికి పూజా కార్యక్రమాలు జరగనున్నట్లు సమాచారం. గ్యాంగ్‌స్టర్ బ్యాక్‌డ్రాప్‌లో రూపొందనున్న ఈ సినిమాకు రెగ్యులర్ షూటింగ్ ఏప్రిల్ తొలి వారం నుంచి ప్రారంభమయ్యే అవకాశం ఉందని సినీ వర్గాలు చెబుతున్నాయి.


ఈ చిత్రాన్ని రామ్ తాళ్లూరి నిర్మించనున్నారని, పాన్ ఇండియా స్థాయిలో భారీ బడ్జెట్‌తో రూపొందించేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారని టాక్. త్వరలోనే అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉంది. ప్రస్తుతం పవన్ కళ్యాణ్ కనిపిస్తున్న స్టైలిష్ లుక్ కూడా ఈ సినిమాకోసమే రెడీ చేసినదేనని ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే 'ఓజీ' చిత్రంలో ముంబై గ్యాంగ్‌స్టర్‌గా కనిపించి ప్రేక్షకులను ఆకట్టుకున్న పవన్ కళ్యాణ్‌ను అదే తరహా పాత్రల్లో చూడాలని నేటి తరం ప్రేక్షకులు కోరుకుంటున్నారు. ఆ అభిరుచిని మరోసారి గ్యాంగ్‌స్టర్ బ్యాక్‌డ్రాప్ కథనే ఎంచుకున్నారని ఫ్యాన్స్ భావిస్తున్నారు. రాబోయే ఈ సినిమా 'ఓజీ' కంటే కూడా ఎక్కువ క్రేజ్ తెచ్చుకుంటుందని అభిమానులు నమ్మకం వ్యక్తం చేస్తున్నారు.

ఈ చిత్రానికి ప్రముఖ సంగీత దర్శకుడు అనిరుద్ సంగీతం అందించే అవకాశాలు ఉన్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. నటీనటుల వివరాలు, ముఖ్యంగా విలన్ పాత్రలో ఓ ప్రముఖ హీరో కనిపించే అవకాశం ఉందన్న ప్రచారం ఆసక్తిని రేకెత్తిస్తోంది. అధికారిక ప్రకటన కోసం అభిమానులు ఎదురుచూస్తున్నారు.

# జపాన్‌లో ప్రభాస్‌కు సూపర్ క్రేజీ

## అనన్ మ్యాగజైన్ కవర్‌పై ప్రభాస్ ఫోటో

టాలీవుడ్ రెబల్ స్టార్ ప్రభాస్ క్రేజ్ రోజు రోజుకీ ప్రపంచవ్యాప్తంగా మరింత విస్తరిస్తోంది. ఇప్పటికే పాన్ ఇండియా స్టార్‌గా గుర్తింపు పొందిన ఆయన, ఇప్పుడు అంతర్జాతీయ వేదికలపైనా తన ముద్రను బలంగా వేస్తున్నారు. తాజాగా జపాన్‌కు చెందిన ప్రముఖ లైఫ్ సెంట్రల్ మ్యాగజైన్ 'అనన' కవర్ పేజీపై ప్రభాస్ కనిపించడం అభిమానుల్లో ఉత్సాహాన్ని రేకెత్తిస్తోంది. ఫిబ్రవరి 10న విడుదల కానున్న ఈ మ్యాగజైన్ 2483వ సంచిక బ్యాక్ కవర్‌పై ప్రభాస్ ప్రత్యేకంగా చోటు సంపాదించటం విశేషం. ఈ గౌరవం సాధించిన మొట్టమొదటి భారతీయ నటుడిగా ప్రభాస్ రికార్డు. గతంలో 'ఆరఆరఆర' సినిమా సంచలన విజయం తర్వాత ఎన్టీఆర్, రామ్ చరణ్ కలిసి ఈ మ్యాగజైన్ కవర్‌పై కనిపించిన విషయం తెలిసిందే. అయితే, ఒక భారతీయ హీరో సోలోగా అనన్ కవర్‌పై మెరవడం మాత్రం ప్రభాస్‌తోనే మొదలైంది. దీంతో ఆయన అంతర్జాతీయ ఫ్యాన్ బేస్ ఎంత బలంగా ఉందో మరోసారి రుజువైంది. ఆయన వ్యక్తిత్వం, స్టైలిష్ లుక్, గంభీరమైన ఆరా ఈ ఫోటోషూట్‌లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మ్యాగజైన్ డిజైన్‌లో ప్రభాస్‌కు ఇచ్చిన ప్రాధాన్యం ఆయన గ్లోబల్ ఇమేజ్‌ను ప్రతిబింబిస్తోంది. డిసెంబర్ 2025లో తన సినిమాల ప్రమోషన్ నిమిత్తం ప్రభాస్ టోక్యో పర్యటనకు వెళ్లిన సమయంలో ఈ ఫోటోషూట్ నిర్వహించినట్లు సమాచారం. అప్పటినుంచే జపాన్ మీడియాలో ఆయనపై ప్రత్యేక కథనాలు వెలువడుతుండగా, ఇప్పుడు అనన్ మ్యాగజైన్ కవర్‌తో ఆ ఆసక్తి మరింత పెరిగింది. జపాన్‌లో ప్రభాస్‌కు ఉన్న ఫ్యాన్ ఫాలోయింగ్, ముఖ్యంగా 'బాహుబలి' తర్వాత ఏర్పడిన ఆదరణ, ఈ గుర్తింపుకు ప్రధాన కారణంగా చెప్పుకోవచ్చు. ఈ వార్త బయటకు రాగానే సోషల్ మీడియా వేదికలపై ప్రభాస్ అభిమానులు ఆనందోత్సాహాలు వ్యక్తం చేస్తున్నారు.




PUBLISHED BY G.KALPANA AND PRINTED AT YAGNA PRINTERS AND PUBLICATIONS, H.NO 18-105/4, OPP HANUMANPET, MALKAJGIRI(M)MEDCHAL- 500047, MEDCHAL MALKAJGIRI DISTRICT,TELANGANA PUBLISHED FROM H.NO02-66/254,MALLAREDDY NAGAR PHASE 1, GAJULARAMARAM, QUTHBULLAPUR, MEDCHAL-500055, DISTRICT MALKAJGIRI ,TELANGANA, EDITOR : G.DAYAKAR REDDY , RNI :TELTEL/2022/83927, PHONE NUMBER 9908293393,040- 45046154